ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 4 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 137 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సాగర్‌కు పెరుగుతున్న వరదప్రవాహం



# మూడు నెలల్లోగా ఎల్ఆర్ఎస్

# ప్రక్రియ పూర్తి

### నిబంధనలకు లోబడి దరఖాస్తుల క్రమబద్ధీకరణ

### నాలుగేళ్లేగా దరఖాస్తుదారులు ఎదురుచూపులు

### కలెక్టర్లను ఆదేశించిన రెవెన్యూమంత్రి పొంగులేటి



**జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్3(అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) పక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు




## అమెరికా పర్యటనకు

# సీఎం రేవంత్

### మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం

### పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు



హైదరాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం కానుంది. శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరి వెళతారు. మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది. నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరే ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో

పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు.

## తెలంగాణలో పులువురు

# ఐఎఎస్‌ల బదిలీ

### ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి




## మహిళలకు 20వేల కోట్ల

# వడ్డీలేని రుణాలు



# పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

### ధరణి తప్పులను గుర్తించని బిఆర్ఎస్

### మంత్రి పొంగులేటి విమర్శలు



**ఖమ్మం,ఆగస్ట్3(అక్షరం న్యూస్)**

: ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. సొంత నియోజకవర్గమైన పాలేరు పాత కాలువకి నీటిని విడుదల చేయడం జరిగిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఓడిపోవడానికి కారణం ధరణి అన్న సంగతి ఈరోజుకి కూడా వాళ్ళు తెలుసుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. అప్పటి పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మా ప్రభుత్వం రాగానే ధరణిని తీసుకెళ్లి బంగాళాఖాతంలో కలుపుతూమని ఆనాడే చెప్పామన్నారు. నిన్న అసెంబ్లీలో ఈనాటి ప్రతి పక్షమైన బీఆర్ఎస్ నాయకులు మా ధరణి వల్ల కోటి మంది ఆనందంగా ఉన్నారని వారి సొంత డబ్బా కొట్టుకున్నారు అంటూ మండిపడ్డారు.

## హిమాచల్‌లో

# కుంభవృష్టి విలయం

### ఒక్క ఇల్లును మిగిల్చి...గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద



## ఎస్సీ వర్గీకరణ కేసు సుప్రీంలో

# అనుమతి

### కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ మాదిగ



# మూడు నెలల్లోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి

నాలుగేళ్లేగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూర్చే ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార పక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ పక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి
నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## అమెరికా పర్యటనకు
# సీఎం రేవంత్

వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్ , శాన్ ప్రాన్సిస్కో, నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. 5వ తేదీన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్‌ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్‌లో యూయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్‌తో భేటీ కానుంది. 14న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలభై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు సాయంత్రం తెలంంగాణ ఎన్ఆర్ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్జీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి

## ఎస్సీ వర్గీకరణ కేసు సుప్రీంలో
# అనుమతి

న్యూఢిల్లీ,ఆగస్ట్3:మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణతో ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ శనివారం భేటీ అయ్యారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్నప్పుడు సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ కేసు విచారణ జరిగింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించి సీజేఐగా ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ఎన్వీ రమణ పంపించారు. ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో అనుమతించినందుకు మాజీ సీజేఐను కలిసి మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని ఈ సందర్భంగా మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభినందించారు. కాగా... ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చని తెలిపింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు,ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది. 6:1తో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించారు. సుప్రీం తీర్పుపై స్పందించిన మందకృష్ణ మాదిగ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణపై ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అది ఏపీలో అమలు అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. నాటి సందర్భంలో సీఎంగా ఎస్సీ వర్గీకరణను చంద్రబాబు నాయుడు అమలు చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు న్యాయం వైపు తీర్పు చెప్పిందని.. ధర్మమే గెలిచిందన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలిచినా ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయామని అన్నారు. ఈ విజయం కోసం 30 ఏళ్లు తపనతో కూడిన పోరాటం చేసామన్నారు. ఈ 30 ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈ విజయం అంకితం చేస్తున్నామన్నారు. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డారన్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమ వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.
అణగారిన వర్గాల వైపు, పేద వర్గాలవైపు న్యాయం నిలబడిందన్నారు. ప్రధాన న్యాయమూర్తులతో పాటు, ఇతర న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలబడ్డ ప్రధాని మోడీ, అమిత్ షా, భుజాన వేసుకుని తమవైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్టాల్ల్లో విద్యా, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని... ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.

## మహిళలకు 20వేల కోట్ల
# వడ్డీలేని రుణాలు

### బడ్జెట్‌లో కేటాయింపులు చేసినం
### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్3 (అక్షరం న్యూస్):**
తెలంగాణలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ముదిగొండ మండలం కమలాపురంలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి మాట్లాడుతూ... మధిర నియోజకవర్గంలో కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. అంగన్ వాడీలో 3వ తరగతి వరకు ఏర్పాటు చేసి నాల్గోతరగతికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు పంపించే ఏర్పాటుకు నాంది పలికామని అన్నారు. అలాంటి పాఠశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ డైరీ చిరకాల వాంఛ ఇదని వివరించారు. నియోజకవర్గంలోని మహిళలను పాడి పరిశ్రమలో వాటాదారులుగా చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి 2014కు ముందే ఇందిరమ్మ డైరీని ప్రవేశ పెట్టామని వెల్లడించారు. నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు గేదెలు ఇచ్చి వారిని పరిశ్రమలో వాటా దారులుగా చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. నియోజకవర్గంలో మిగిలిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభిస్తామని మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

## తెలంగాణలో పులువురు
# ఐఏఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,ఆగస్ట్3 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా
బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## సాగర్‌కు పెరుగుతున్న వరదప్రవాహం

నల్లగొండ,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 4.94 లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 563.60 అడుగులు ఉన్నది. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 240.83 టీఎంసీలుగా ఉన్నది. సాగర్ కుడి కాలువకు 6,324 క్యూసెక్కులు.. ఎడమ కాలువకు 1418, ఎల్ఎల్‌బీసీ (ఏఆర్ఎంపీ)కి మరో 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మరో వైపు జూరాల ప్రియ దర్శణి డ్యామ్‌కు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 2.90లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రస్తుతం జలాశయం నుంచి 2,66,192 వరదను దిగువకు వదులుతున్నారు. స్పిల్‌వే నుంచి 2,45,750 క్యూసెక్కులు, పవర్‌హౌస్ నుంచి 17,782 క్యూసెక్కులు విడుదలవుతున్నది. జలాశయం నీటిమట్టం 7.991 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.284 టీఎంసీల నిల్వ ఉన్నది.

# పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

దేశంలో ఉన్న 18 రాష్టాల్ల్లో రెవెన్యూ చట్టాలని క్షుణ్ణంగా పరిశీలించి.. వాటిలో ఉన్న మంచిని తీసుకొని ఒక కొత్త చట్టాన్ని తీసుకు రాబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఆనాటి ప్రభుత్వం లాగా కాకుండా ప్రజా అభిప్రాయాలతో మంచి చట్టాన్ని తీసుకు రాబోతున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఆ చట్టం యొక్క వివరాలు పబ్లిక్ డోమెన్ లో పొందుపరచడం జరుగుతుంది.. కవులు, కళాకారులు గ్రామాల్లో ఉన్న రైతులు ప్రతి ఒక్కరి సూచనల మేరకు మంచిని తీసుకొని మంచి రెవెన్యూ చట్టాన్ని తయారు చేయబోతున్నామన్నారు. రైతాంగం ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలాగా తిరగకుండా ఈ పేదోడి ప్రభుత్వం రైతన్నలకి మంచి చట్టాన్ని ప్రవేశ
పెడుతుందని అన్నారు.



# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

**రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం**
**రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం**
**ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం**
**కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్**
**కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు**
**భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు**
**భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన**

జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్3: పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్థించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు..త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు.అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందిం చామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్టమొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ఈ జిల్లాలో ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నారు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# హిమాచల్‌లో కుంభవృష్టి విలయం

సిమ్లా,ఆగస్ట్3: హిమాచల్ ప్రదేశ్‌లో కుంభ వృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తడంతో.. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో ఒక్క ఇల్లు తప్ప అంతా ధ్వంసమైంది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితాదేవీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తమ భయానక అనుభవాన్ని పంచుకున్నారు. ఆ విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా వినిపించిన పెద్దశబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకువచ్చాం. తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకు పోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి, తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్ల ముందే అంతా కొట్టుకుపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదని అనిత తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బఖ్షి రామ్‌కు ఈ విలయం తీరనినష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబసభ్యులను కోల్పోయింది. వారంతా ఈ వరదల్లో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున నాకు ఈ విషయం తెలిసింది. నేనప్పుడు రాంపూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపుచర్యలు
చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సిఉంది. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి డీసీ రాణా మాట్లాడుతూ.. 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. సమేజ్ ఖాడ్ నుంచి రాకపోకలు సాగించే రోడ్డు మొత్తం ధ్వంసమైందని, పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే.. ఉత్తరాదిని వరుణుడు వణికిస్తున్నాడు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌కు చేరుకొనే మార్గంలో యాత్రికులు చిక్కుకుపోవడంతో వారిని ఆదుకొనే చర్యల్లో భారత వాయుసేన హెలికాప్టర్లు కూడా పాల్గొంటున్నాయి. ప్రస్తుతానికి యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. దెబ్బతిన్న మార్గాన్ని పునరుద్ధరించేవరకు యాత్రికులు నిరీక్షించాలని జిల్లా యంత్రాంగం సూచించింది.



# విషజ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలి

**-ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలి**
**-ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలి**
**-గ్రామాల్లో జ్వర బాధితులను నిత్యం పర్యవేక్షించాలి**
**-సీజనల్ వ్యాధుల సీజన్ అంతం అయ్యే వరకు ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉండాలి**
**-సి హెచ్ గణేష్ సీపీఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి**

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు3/అక్షరం న్యూస్...**

గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే జ్వరాల నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ గోపాలపురం గ్రామ కార్యదర్శి సిహెచ్ గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం,గోపాలపురం పంచాయతీ కార్యాలయం ముందు న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సి హెచ్ గణేష్ మాట్లాడుతూ,వైద్య సమస్యలు పరిష్కరించాలని,అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఆందోళనలు చేసినప్పటికీ ఎలాంటి స్పందనలేదని, ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు.విషజ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంతక్షణమే ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని,కంటి తుడుపు గా కాకుండా వైద్యులను సమక్షంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేయాలనీ కోరారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిఎడల సిపిఐ(ఎమ్-ఎల్) న్యూడెమోక్రసీ



ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గొల్ల వెంకన్న, మట్టపల్లి వెంకన్న, గుత్తుల కొండలరావు ,నరసయ్య మహేష్ ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## కోమట్లగూడెం లో వికృతంగా వీధి కుక్కలు



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ ఆగస్టు 3(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని కోమట్లగూడెం గ్రామంలో బ్యాక్టీరియల్ ఎలర్జీ బారిన పడిన వీధి శునకాలతో ప్రజలు ఆడలెత్తిపోతున్నారు తీవ్రచర్మ వ్యాధి సోకివీధి కుక్కలు మృత్యువాత పడుతున్నాయి శరీరంపైజట్టు రాలి ఒంటి నిండా పుండ్లు వాటి నుంచి రక్తం కారుతూ వికృతంగా కనిపిస్తున్నాయి వీధుల్లో శునకాలు కనబడితే స్థానికులు భయాందోళనలతో పరుగులు తీస్తున్నారు ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి శునకాల నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు

# సిహెచ్ సి ఆసుపత్రి లో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది నియమించాలి...

**-30 పడకల ఆసుపత్రిలో ఒక్కరే డాక్టరు**
**-రోగుల ఇబ్బందులు పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు**
**-విష జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు**
**-జ్వరాలతో గజగజ వణికిపోతున్న గ్రామాలు**
**-నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ**
**-కందునూరి శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి**

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు3/అక్షరం న్యూస్...**

సీజనల్ వ్యాధులు,విషజ్వరాల తో ఇబ్బందులు పడుతున్న రోగులకు ప్రభుత్వ వైద్యం అందించే విధంగా కృషి చేయాలని సిపిఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక సిహెచ్ సి ఆసుపత్రి ముందు సిపిఎం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రోగులతో కలిసి అందోళన చేపట్టారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, గార్ల మండల వ్యాప్తంగా పల్లెలన్నీ విష జ్వరాలతో గజగజ వణికిపోతున్నాయని, ప్రజలు జ్వరాలతో అల్లాడిపోతుంటే వైద్య మరియు ఆరోగ్య శాఖ నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహారిస్తుందన్నారు. మండల వ్యాప్తంగా 20 గ్రామపంచాయతీల నుండి ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ, వైద్యం నిమిత్తం 30 పడకల ఆసుపత్రికి వస్తే ఆశించిన స్థాయిలో వైద్యం అందడంలేదన్నారు. వైద్యం కోసం వచ్చే ప్రజలు నేలపై కూర్చొని అవస్థలు పడుతున్నారని,ఏజెన్సీ ప్రాంతాలపై అలసత్వాన్ని విడి తక్షణమే పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలని




డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే,ఇతర అధికారు లు హాస్పిటల్ ను సందర్శించినప్పటికీ వైద్యుల నియామకం కాకపోవడం బాధాకరం అన్నారు. రోజుకు రోజు పెరుగుతున్న జ్వర పీడితుల అవస్థలు చూసైనా వైద్యులను నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు భూక్యా హరినాయక్,మండల నాయకులు అలవాల సత్యవతి, చింత మౌనిక, అంబటి విరస్వామి, వంగూరి వేంకటేశ్వర్లు, గుండె వీరభద్రం, నాగరాజు, కోటయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదురుచూస్తున్న పిల్లలు.. జాడలేని ఉపాధ్యాయులు.....?

**మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో తాళం తీయలేదు**
**వారంరోజుల నుంచి ఉపాధ్యాయుల ఇష్టారాజ్యం**
**పట్టించుకోని ఎంఈఓ**

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 3 (అక్షరం న్యూస్)**




గంగారం మండల కేంద్రము లో ని కోమట్లగూడెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయురాలు కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు ఉదయం 9:45 గంటలైనా ఉపాధ్యాయులు పాఠశాల కు రాకపోవడంతో వచ్చే పిల్లలకు తాళం వేసి ఉండడంతో తిరిగి పిల్లలు ఇంటికి వెళ్లి పోయారు 9.45తరువాత ఉపాధ్యాయులు రాక దింతోకోమట్లగూడెం గ్రామ పంచాయతీ పిల్లలకు అందుబాటులో ఉపాధ్యాయులు లేక పోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయుల సిబ్బంది ఇష్టా రీతిన వ్యవహరించడం సరికాదని గ్రామ ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి దీనిపై మండల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 03 అక్షరం న్యూస్**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం 22 సంవత్సరాలుగా మహిళల చేత కొన్నిచోట్ల వంట తెలిసిన పురుషుల చేత తెలంగాణ మధ్యాహ్న భోజనం చక్కగా నడుస్తుందని అంటే దానికి కారణం స్థానికులేనని అన్నారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ అనంతరం వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని సమయానికి వేడివేడిగా పాఠశాల ఆవరణలోని వంటలు నిర్వహించి ఇంటి పిల్లలకు ఇంటి భోజనంలా వడ్డిస్తూ పిల్లలను మంచిగా చూసుకుంటున్నారని కానీ ఏముఖ్యమంత్రి వచ్చిన ఎన్నికల సమయంలో కార్మికులకు జీతభత్యాలు పెంచి వారి సమస్యలు తీర్చి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా డబ్బులు చెల్లిస్తామని తెలిపి పదవులు రాగానే కార్మికులను పట్టించుకున్న పాపాన లేదని అన్నారు మధ్యాహ్న భోజన మెస్ బిల్లులకు సంబంధించి పెరుగుదలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా స్వచ్ఛంద సంస్థలకు అప్పచెప్పుతామని కాలయాపన చేస్తూ స్వచ్ఛంద సంస్థలతో మాట్లాడుతూ తరాలు గడిపి ఇటు వ్యవస్థను మార్చకుండా అటు స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పలేని స్థితిలో ముఖ్యమంత్రిలు మధ్యాహ్న భోజన వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు స్వయానా తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి గారి అల్పాహారం ఏంటి మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనాలు ఏంటి పనితీరు చూసి త్వరలోనే కార్మికులకు కచ్చితంగా 10000 రూపాయలు గౌరవ వేతనం ఇచ్చి వీరికి చార్జీలు కోడిగుడ్లు వాటికి సంబంధించిన ఎప్పటి రేట్లు అప్పుడు ఇస్తామని ప్రతిష్ట చేస్తావని తెలిపిన ముఖ్యమంత్రి ఇప్పుడు పట్టించుకోవడంలేదని పథకాన్ని వేరే సంస్థల వైపు చూస్తూ 54,000 మంది మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టడానికి స్వచ్ఛంద సంస్థలు అప్ప చెప్పడానికి సిద్ధమయ్యారని సంస్థ ఏదైతే ఆహారాన్ని పిల్లలు తినలేరని వారు మాంస ఆహారాలు కోడిగుడ్లను పిల్లలకు అందివ్వడం లేదని చాలా జిల్లాల్లో స్వచ్ఛంద సంస్థల పేరుతో నడుస్తున్న అక్కడ పిల్లలు మధ్యాహ్న భోజనాన్ని తినడం లేదని అన్నారు అది కాస్త ఆహారం కాస్త పశువులకు పడేయడం జరుగుతుంది రెండు సంవత్సరాల క్రితం భద్రాద్రి కొత్తగూడెంలో స్వచ్ఛంద సంస్థ నిర్వహించి అభాసపాలైంది తెలిపారు అది గమనించిన విద్యావేత్తలు ఉపాధ్యాయులు ఈ ఆహారం పిల్లలు తినలేరని దుగ్గొలుపెట్టగా మధ్యాహ్న భోజన కార్మికులు కూడా వ్యతిరేకించగా స్వచ్ఛంద సంస్థ బంద్ అయింది దానిని గమనించాలని ప్రభుత్వాన్ని కోరారు ఇప్పటికైనా మరి విద్యావేత్తలు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రుల అభిప్రాయాలు సీఎంకి తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు వీటిని గమనించిన సీఎం మధ్యాహ్న భోజన కార్మికులకు జీతభత్యాలు ఇచ్చి ప్రస్తుతం ఉన్న రేట్లు మధ్యాహ్న భోజనకి కావలసిన సరుకులకు కేటాయిస్తూ మధ్యాహ్న భోజన వ్యవస్థను పటిష్టం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు

# నేతకాని కాలనీలో వీధి దీపాలు సక్రమంగా వెలిగే విధంగా చూడాలి

**మహబూబాబాద్ జిల్లా నేత కాని కుల సంఘం అధ్యక్షుడు దుర్గం మురళి నేత**

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 3 (అక్షరం న్యూస్)**



గంగారం మండలం లోని కోమట్లగూడెం నేత కాని కాలనీలో వీధి దీపాలు నిర్వహణపై నేత కాని కుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుర్గం మురళి నేత తన కార్యాలయంలో (పూజలు అధికారులతో సమీక్షించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి దీపాలు నిర్వహణ పై పకడ్బందీ పర్యవేక్షచే పట్టాలని పని చేయనివాటి స్థానంలో కోత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు ప్రధాన రహదారులతో పాటు కాలనీ రహదారుల పైనా ఎక్కడ వీధి దీపాలు పనిచేయక పోయిన మార్చ లన్నారు ఇప్పటికే మేపరిధిలోని పలు ప్రాంతాలలో నెల కోన్న వీధి దీపాల పై ఫిర్యాదులు అందుతున్నాయని ఆగస్టు 5 లో గా అన్నింటినీ పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుర్గం మురళి నేత అదేశించారు ఈకార్యక్రమంలో మండల నాయకులు (పజలు తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా స్థావరాలపై పోలీస్ దాడులు.



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు3/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై తెల్లవారుజామున నుండి దాడులు నిర్వహించి, గ్రామస్థులకు గుడుంబా వలన జరిగే నష్టాల గురించి, వాటితో పాటు కొత్త చట్టాలు, సైబర్ నేరలు,గంజాయి,ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడులు మరియు కఠిన శిక్షల పైన అవగాహన కలిపించిన మహబూబాబాద్ జిల్లా పోలీసులు,అధికారులు మరియు సిబ్బంది.ఈ దాడులలో జిల్లా పరిధిలో మొత్తం 272 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 50 కేజీలు, 8330 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసి 29 కేసులు నమోదు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు , సీఐలు , ఎస్ఐలు మరియు సిబ్బంది కలిపి 124 మంది పాల్గొన్నారని తెలిపారు.మహబూబాబాద్ జిల్లా లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులు నిర్వహించిన అనంతరం గ్రామస్థులకు గుడుంబా వలన జరిగే నష్టాలని వివరించి అవగాహన కల్పించామన్నారు. నూతన చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు,గంజాయి, గుట్కా,బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించిన్నట్లు తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన, అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ అన్నారు.

## రైతు భరోసా కోసం రైతన్నల ఎదురుచూపు...

**నిర్దిష్ట సమయంలో అందని రైతు భరోసా...**
**రైతు భరోసా అందక తొలకరి వాన సాలుకు,విత్తనాలు, ఎరువుల ఖర్చునేలా సమకూర్చాలోనని ఆందోళనలో రైతులు...**



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు3/అక్షరం న్యూస్...**

తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీని, ప్రభుత్వం ప్రకటించి,పేద మధ్యతరగతి రైతులను ఆదుకోవటం హర్షించదగిన విషయం. కాంగ్రెస్ పాలక ప్రభుత్వం తమ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఒక్కొక్క పథకాన్ని సమర్ధంగా నిర్వహిస్తూ వస్తున్న క్రమంలో ఈ ఏడాది ఖరీఫ్ పంట ఆరంభంలో ప్రభుత్వం తమకు రైతు భరోసా సాయాన్ని నిర్దిష్ట సమయంలో అందించకపోవటంతో రైతన్నలు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని,పాత బ్యాంకు రుణాలను కట్టి,మరలా రుణం పొందే దిశగా ఆలోచన చేయని రైతులు,అటు బ్యాంకుల ద్వారా కొత్త రుణాలు పొందక,ఇటు ప్రతీ యేటా జూన్ మాసంలో అందే రైతు భరోసా సాయం అందక,తొలకరి వాన సాలుకు,విత్తనాలు,ఎరువులు,వ్యవసాయ ఖర్చులనెలా సమకూర్చుకోవాలో తెలియక,మళ్ళీ అప్పులు చేసే దిశగా దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ రుణమాఫీ ప్రకటనతో అటు బ్యాంకర్ల చుట్టూ కొత్త రుణాల కొరకు తిరుగుతూ,సకాలంలో కొత్త రుణాలకు నోచుకోని రైతులు మిత్తీ ఎక్కువైనా పర్లేదని అప్పుల వేటలో పడుతున్నారు. తమ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగా ప్రభుత్వం ఎకరాకు పదిహేను వేల రూపాయల రైతు భరోసా సాయాన్ని సకాలంలో ఇవ్వలేకున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతు సంక్షేమం కోసం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గృహ,సేద్యానికి ఉచిత విద్యుత్, రుణమాఫీ చేస్తూ,అలాగే రైతు భరోసా సాయాన్ని త్వరగా అందిస్తే బాగుంటుందని,అందుకు ఇకనైనా తగు కార్యాచరణతో ప్రభుత్వం వెంటనే రైతు భరోసా సాయాన్ని ప్రకటించాలని పేద మధ్యతరగతి రైతులు కోరుకుంటున్నారు.

## స్వగ్రామం చేరిన మృతదేహం....!

**సహకరించిన గల్ఫ్ జేఏసీ ఉపాధ్యక్షుడు గంగుల మురళీధర్ రెడ్డి.**
**ఆది, పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.**




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 03 (అక్షరం న్యూస్):**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ నూకలమర్రి గ్రామానికి చెందిన పెండ్యాల చంద్రకాంత్ (55) అబుదాబిలో పని చేస్తు అనారోగ్యంతో చికిత్స పొందుతూ జూలై 29 మృతి చెందాడు చంద్రకాంత్ మృతదేహాన్ని భారత్ కు రప్పించడానికి ఆయన కుటుంబ సభ్యులు, వారి బంధువు, మాజీ సర్పంచ్ తిరుపతి ద్వారా గల్ఫ్ జెఏసి ఉపాధ్యక్షుడు గంగుల మురళీధర్ రెడ్డి సహాయంతో ఎంబస్సీకి ఐసిడబ్ల్యూఎఫ్ ఫండ్ సహాయంతో మృతదేహం రప్పించాలని రాయబార కార్యాలయాన్ని అభ్యర్థిస్తూ, తెలంగాణ ప్రభుత్వాన్ని ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించమని కూడా కోరుతూ , వారికి కావలసిన అఫిడేవిట్ పత్రాలను రెక్వెస్ట్ పాత్రలకు సహకరించారు .తెలంగాణ ఎన్ఆర్ఐ డిపార్ట్మెంట్ అధికారి చిట్టిబాబు ఐసిడబ్ల్యూఎఫ్ (ఐ సి డబ్ల్యూ ఎఫ్) ఫండ్ ద్వారా మృతదేహాన్ని రప్పించాలని ఎంబస్సీకి టెలెక్స్ పంపి అభ్యర్థించారు. ఈ ప్రయత్నానికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా మద్దతు అందించారు. అబు ధాబి లో ఉన్న వారి బంధువులు పండ్ల రమేశ్ ,గుగ్గిల్ల తిరుపతి ఈ విషయం లో పని చేస్తూ అద్యక్షుడు గద్భండ నరేందర్ టీమ్, మాజీ ఐఎస్సి సెక్రెటరీ ఐత రాజ శ్రీనివాస రావుల సహకారం తో మృతదేహన్ని ఉచితం గా భారత్ కు రప్పించడానికి సహకరించారు.

ఇంటికి పెద్ద దిక్కు అయిన చంద్రకాంత్ మరణంతో ఆయన భార్య లావణ్య (42), కుమారుడు సాయి తేజ (20) కూతురు హాసిని (17) మరియు కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతదేహం స్వగ్రహం తీసుకురావడానికి సహకరించిన ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎవరైనా ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ పాల్పడితే వెంటనే షీ టీమ్స్ ను ఆశ్రయించాలి..

**హాట్ స్పాట్ ఏరియాలో మఫ్టీల్లో నిఘా..**

**నూతన చట్టాలతో మహిళలకు మరింత రక్షణ : పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**

**జ్యోతి నగర్ ఆగస్టు3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ పనిచేస్తునట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ ) తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో ,స్కూల్స్ ,కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, %ు= ఎశీఎవ%, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.జూలై నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం కి మొత్తం 08 పిర్యాదులు రావడం జరిగింది అని వివరించారు.
అందులో 06 పిర్యాదులు పెద్దపల్లి షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. 02 పిటిషన్ లు మంచిర్యాల షీ టీం వారికీ వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది . 03 పిర్యాదులను




సంబందించిన పోలీస్ స్టేషన్ కి తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 03 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరిగింది. 05 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 58 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో –30, మంచిర్యాల జోన్ పరిదిలో - 28 అదేవిధంగా 235 హార్ట్ స్పాట్స్ విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో –121, మంచిర్యాల జోన్ పరిదిలో - 114 మరియు డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగిందని చెప్పారు.

# ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలో ఇన్వెస్టర్ సెరిమని కార్యక్రమం..!







**జ్యోతి నగర్ ఆగస్టు 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం ఎరువుల కర్మాగారం టౌన్ షిప్ లోని శ్రీచైతన్య పాఠశాలలో ఇన్వెస్టర్ సెర్మనీ "పేరు మీద ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల కి స్కూల్ హెడ్ బాయ్ రెడ్ గర్ల్స్ తోపాటు వివిధ పోస్టులకు ఎన్నుకోబడిన విద్యార్థిని, విద్యార్థులకు బ్యాడ్జీల ప్రధానోత్సవం జరిగింది.. శనివారం జరిగిన
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథులుగా విచ్చేసి విధ్యార్థిని విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రదానం చేశారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు వారి నుంచి సంధ్యారాణి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో అనేక సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...
. విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యార్థులను ప్రజాస్వామ్య పద్దతి లో ఎన్నికలు నిర్వహించి, విద్యార్ధులే తమ నాయకులను ఎన్నుకోవడం ఎంతో హర్ష దాయకం అన్నారు. "నేటి విద్యార్థులే రేపటి పౌరులు" కనుక విద్యార్థులందరు విద్యార్థి దశనుండి చదువుపై ద్యాసపెట్టి సెల్ ఫోన్, టీవి లకు ఆకర్షితులు కాకుండా, తల్లిదండ్రుల అభీష్టం ప్రకారం అభిష్టానికి అనుగుణంగా ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపల్ రవికాంత్ మాట్లాడుతు శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కావలసిన అన్ని రకాల కార్యక్రమాలను నిర్వహిస్తుందని, విద్యార్థుల మేధస్సును అనుసరించి వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలో డిఎం రమేష్ ప్రైమరీ ఇంచార్జ్ సౌజన్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 03 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు మున్సిపల్ కమిషనర్ ఆకుల శనివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు ఆర్పీలు మరియు ఓబీలతో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ప్రతిరోజు ఒక్కో కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ల సహకారంతో వార్డులలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ 5వ తేదీన పెద్దపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాలని అన్నారు భారీ వర్షాలు అనే నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శిథిలవస్థలో ఉన్నటువంటి ఇండ్లపట్ల అవగాహన కల్పించాలని అలాగే వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను గుర్తించాలని వార్డు ప్రజల చేత శ్రమదానం కార్యక్రమం నిర్వహించాలని శుక్రవారం రోజున డ్రైడే ఫ్రైడే నిర్వహించాలని నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లకు ఇంకుడు గుంతలు ఉండేలా ఇంటి యజమానులకు తెలియజేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం



వహించినచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ టిపిఓ శ్రీహరి టిపిఎస్ వినయ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్ సురేందర్ మెప్మా ఎడిఎంసి మౌనిక సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి రాజు వార్డ్ ఆఫీసర్లు మెప్మా ఆర్పీలు ఓబీలు శానిటేషన్ జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 03 అక్షరం న్యూస్**

రామగిరి మండలం నాగ పల్లి గ్రామంలోని మూడు అంగన్వాడి పాఠశాలలో శనివారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. తల్లులకు తల్లిపాలు, ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. కేవలం తల్లి పాలు ఆరు నెలల వరకు ఇవ్వాలని, అనుబంధ ఆహారం ఇస్తూ తల్లిపాలను రెండు సంవత్సరముల వరకు కొనసాగించాలని వివరించడం జరిగింది. పిల్లల పెరుగుదలపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని చెప్పడం జరిగింది. అనంతరం పిల్లలకి సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, ఎమ్మెల్ హెచ్ పి రాణి నవ్య,ఏఎన్ఎమ్స్ రాణి, శారద, గ్రామ సెక్రెటరీ స్వప్న, కారోబారి సంధ్యారాణి, వివో శ్రీలక్ష్మి గ్రామపంచాయతీ సిబ్బంది, వాడీ టీచర్స్ సుగుణ భాయ్, లావణ్య ఆయాలు మల్లీశ్వరి, వసంత, తార,తులసి, సునీత అధిక సంఖ్యలో గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్ల తల్లులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 3(అక్షరం న్యూస్)** గంగారం మండలం లోని గ్రామాలను హరిత బోనాలుగా తీర్చిదిద్దుతూ పర్యావరణ పరిరక్షణ సమతుల్యత సాధించేందుకు ఆగస్టు 5 వతేది నుండి 9వతేదివరకు5రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో అప్పారావు తెలిపారు శనివారం వారు అక్షరం న్యూస్ తో మాట్లాడుతూ శ్రమదాన కార్యక్రమాల్లో (పజలను పెద్ద ఎత్తున భాగ స్వాములను చేయాలని నిర్దేశించిన విధంగా ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతం అయ్యేలా నిర్వహించాలని ఆయన సూచించారు

## ఎన్టీపీసీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎఫ్‌సిఐ కార్నర్‌లో ఎస్సీ వర్గీకరణ సంబరాలు





**జ్యోతి నగర్ ఆగస్టు 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల సుధీర్ఘ కాలం నుంచి నిరంతర పోరాటం చేస్తున్నటువంటి మంద కృష్ణా మాదిగ గ నాయకత్వం లో ఈ పోరాట ఫలం మొన్న భారతదేశ అతి ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ ఒక సంచలన తీర్పు ఇవ్వడం దేశం లో నే సంచలం గా భావిస్తూ ఎస్సీ–ఏబిసిడి వర్గీకరణ జరగడం తో హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్టీపీసీఎమ్మార్పీఎస్ ఈదునూరి కొమురయ్య ఆద్వర్యంలో శనివారం ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లోసుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ వచ్చిన సందర్భంగా సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ బీజేపీ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమవారపు లావణ్య పాల్గొని ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బాణాసంచాలు కాల్చి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్ల పంపిణీ నిర్వహించారుఅనంతరం మాట్లాడుతూ ఎంతోమంది త్యాగ ఫలితంవారియొక్క కష్టని, పోరాటాలను , కీర్తిస్తూ, మరి ఈ యొక్క సుదీర్గ పోరాటానికి మొన్న జరిగిన సార్వత్రికఎన్నికల్లో బీజేపీ , మోది ఇచ్చిన హామీల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి వారిపై ఉన్న నమ్మకాన్ని బలపరుచుకున్న ప్రజల శ్రేయస్సే ముఖ్యం అని మోదీ గొప్ప మనసును చాటుకున్నారు, ఎంనో రాజకీయ పార్టీలు వారి పోరాటానీ వాడుకొని గాద్దెఏక్కినారు తప్ప వర్గీకరణకు వారి చిత్తశుద్ధిని ప్రదర్శించలేదు అని కొనియాడారు , ఈ వర్గీకరణతో అని వరగల దళితులకు న్యాయం జరుగుద్ది అని భవిషత్తు తరాలకు బాటలు వేశారు అని అదే విధంగా ఈ పోరాటం. లో ఎందరో త్యాగాలను గుర్తు చేసుకుంటూ, క్రియాశీల పాత్ర పోషించిన స్టేట్ అండ్ లోకల్ నాయకులకు ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ నాయకులు మంద రవికుమార్, ఇంచార్జ్ ఈదునూరి మల్లేష్, అడ్వొకేట్ సంజీవ్, కోట మల్లేష్, అజయ్,బైరం కుమార్, అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాలలో గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 03 అక్షరం న్యూస్**

శాతవాహన యూనివర్సిటీ శుక్రవారం సోమవారం ప్రకటించిన రెండవ నాల్గవ ఆరవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగింది బీఎస్సీ బీకాం విభాగంలో పి. గాయత్రి 9.54, సుల్తానా 9.36 ,కూన పల్లవి 9.32 ,బి.శాలిని 9.29 ,ఆర్. కావ్య 9.23, పి .సంతోషిని 9.22 ,ఏ మేఘన 9.14, ఎన్. శృతిహాసిని 9.05, జి.పూజ 9.0 ,సమీనా 9.0 మార్కులు సాధించారు. 8.0 జిపిఏ పైన 121 విద్యార్థులు సాధించారు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని తెలియజేశారు అదేవిధంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు లెక్చరర్లు అభినందించారు

# రేపటినుండి రామగుండం కార్పొరేషన్ లో స్వచ్ఛ ధనం.. పచ్చదనం...

## కమిషనర్ శ్రీకాంత్





**జ్యోతి నగర్ ఆగస్టు 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూం**

ఈనెల 5 నుండి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న " స్వచ్ఛదనం %–% పచ్చదనం " కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు , వార్డు అధికారులు , మెప్మా ఆర్ పి లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రార%శీ% భిస్తున్న ఈ కార్యక్రమాన్ని రామగుండం నగరంలో అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విధి విదానాలననుసరించి ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించినట్లు తెలిపారు. ఆగస్టు 5 న ప్రారంభ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులు , స్వయం సహాయక సంఘాలు , వార్డు కమిటీ సభ్యుల సహకారంతో స్వచ్ఛదనం %–% పచ్చదనం మెరుగుపరచడం పై అవగాహనా సమావేశాలు ర్యాలీ , ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఆగస్టు 6 న త్రాగు నీటి వనరులు , వాన నీటి సంరక్షణ కు సంబందించిన పనులు , 7 న నీరు నిలిచిన గుంతలను పూడ్చడం , మురుగు నీరు నిలువ ఉండ కుండా ఏర్పాట్లు చేయడం , 8 న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో జ్వర సర్వే , అంటువ్యాధుల వ్యాప్తి నివారణా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే పశు సంవర్ధక శాఖ సిబ్బంది సహకారంతో కుక్కల సర్వే , మనుషులపై దాడి చేసే స్వభావం ఉన్న వీధి కుక్కలను గుర్తించి స్టెరిలైజ్ చేయడం, జంతు జనన నియంత్రణ కేంద్ర నిర్వహణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 9 న డ్రై డే పాటిస్తూ నివాస గృహాలతో పాటు ప్రభుత్వ సంస్థలు , ప్రభుత్వ స్థలాలను శుభ్రం చేయడం , శిధిలావస్థ కు చేరుకున్న భవనాలు , గోడలను గుర్తించి తొలగించడం, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం , మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి విజయవంతంగా నిర్వహించడానికి అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , సూపరిండెంట్ మనోహర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం జిల్లా పరిషత్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు






**జ్యోతి నగర్ ఆగస్టు 3 పెద్దపల్లి జిల్లాఅక్షరంన్యూస్**

రామగుండం జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆద్వర్యం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు ముఖ్య అతిథిగామండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు .విద్యార్థులు చిన్ననాటినుంచే కష్టపడి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. చేడు అలవాట్లు వ్యసనాలకు దూరం గా ఉండాలన్నారు.ఈ కార్య క్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ శారద అజ్మీర ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,ప్రధాన కార్య దర్శి జవ్వాజి శ్రీనివాస్,న్యాయ వాదులు భూమయ్య,ప్రసన్న,షానవాజ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి : కార్పొరేటర్ స్రవంతి నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 03/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ వార్డ్ లో వెస్టిన్ కాలనీలో నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కార్పొరేటర్ స్రవంతి నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానికులు తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరించాలని అధికారుల చుట్టూ తిరిగానన్నారు. కానీ ఇప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో శనివారం కాలనీవాసులతో కలిసి జలమండలి కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా నాలుగు, ఐదు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని అది కూడా మోటార్ల వాడితేనే నీళ్లు వస్తున్నాయని అన్నారు. నీళ్లు లేకపోవడంతో పనులు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అధికారులు మాత్రం చెప్పేదొకటి చేసేది ఒకటని అధికారులు వారం రోజుల్లోగా నీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పినట్లు వివరించారు. నీటి సమస్యను వారం రోజుల్లోగా తీర్చకపోతే వెయ్యి మందితో ధర్నా చేస్తామని ఆమె తెలిపారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంపై బీజేఎంసీలో అధికారులతో సమావేశమైన మేయర్, డిప్యూటీ మేయర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 03/ అక్షరం న్యూస్ : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేయడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుంచి 9 వరకు వివిధ కార్యక్రమాలను 22 డివిజన్‌లలో చేపట్టేందుకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 5 వ తేదీన స్వచ్ఛదనం పచ్చదనం ప్రారంభం, 6 వ తేదీన తాగు నీరు, వర్షపు నీటి సంరక్షణ, 7 వ తేదీన కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు పూరించడం, 8 వ తేదీన ఆరోగ్యం - వీధి కుక్కలపై దృష్టి పెట్టడం, 9 వ తేదీన ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రపరచడం పై చర్చించినట్లు తెలిపారు. ప్రణాళికబద్ధంగా ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం అవగాహన కార్యక్రమం విధి విధానాలపై ప్రత్యేకంగా చర్చించామన్నారు. ఈ మేరకు అందరూ సమాయత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాము, శ్రీనాథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్రవంతి నరేందర్, పద్మావతి పాండు, అస్లాం, మేనేజర్ మంజులత, డీఈఈ, ఏఈ, ఎస్సై, టీఎంసీ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, మెప్మా ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన..రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం /తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

మధిర నియోజకవర్గ ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం ప్రారంభోత్సవం, శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో 4 కోట్ల 65 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రహదారులకు శంఖుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. కమలాపురం ఎస్సీ కాలనీ నుంచి పమ్మి వరకు రూ. 2 కోట్ల 40 లక్షలు, కమలాపురం నుంచి జిల్లేడుగడ్డ వరకు రూ. 2 కోట్ల 25 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కమలాపురం గ్రామంలో రూ. 5 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు, కమలాపురం నుంచి అయ్యగారిపల్లి వరకు రూ. 2 కోట్లు, కమలాపురం నుంచి అమ్మపేట వెలిగొండ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రూ. 3 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. మల్లన్నపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన 132/33 కేవీ సబ్ స్టేషన్ ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. అంతకుముందు ముదిగొండ మండలం, కమలాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో ఉప ముఖ్యమంత్రి ని సత్కరించారు. బాణాసంచా పేలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ భట్టి విక్రమార్కపై తమ అభిమానాన్ని చాటుకుంటూ, దారి పొడుగునా ఆయన వెంట గ్రామస్తులు బారులు తీరి నడిచారు.

# యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలి

- గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం
- సమాజాన్ని కాపాడుకుందాం
- మాదక ద్రవ్యాలను అరికడదాం
- సమాజాన్ని కాపాడుదాం
- భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ ఐ పీ ఎస్ చేతుల మీదుగా పోస్టర్ విడుదల




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 3/ అక్షరం న్యూస్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడుదాం అనే కార్యక్రమం తో యువతలో చైతన్యాన్ని నింపడానికి డివైఎఫ్ఐ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది, అందులో భాగంగా ఈరోజు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ ఐ.పి.ఎస్ చేతుల మీదుగా మాదకద్రవ్యాల వినియోగం వద్దు అనే పోస్టర్ విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాలంగి హరికృష్ణ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరం, దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం. మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతే. దురదృష్టవశత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తెలియాడి జ్ఞానాన్ని విచక్షణను శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు, గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుంది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించనుంది, దీనికి తోడు ప్రభుత్వం కూడా వీటిని పూర్తిగా నిషేధించే విధంగా చట్టం చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి దందా విస్తరిస్తుంది, అంతేకాదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, ప్రత్యేకంగా ఏజన్సీ ప్రాంతంలో మాదక ద్రవ్యాలు వివిధ రాష్ట్రాల సరిహద్దుల నుంచి పూర్తిగా విస్తరిస్తున్నాయి బడి పిల్లల నుంచి కాలేజీ వరకు ఈ మహమ్మారి చేరుకుంది, బడి పిల్లల నుంచి యూనివర్సిటీ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా సినీ ప్రముఖులు వ్యాపారవేతలే, కాకుండా మధ్య తరగతి ఈ మత్తు మహమ్మారికి బానిసలౌతున్నారు, సామాజిక న్యాయం, సాధికారతపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయి నివేదిక ప్రకారం రాష్ట్రంలో 29 లక్షల మంది మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిసింది, గంజాయి కొనడానికి డబ్బుల్వి లేదని కన్నవారిని కడ తీర్చిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి, పూర్తిస్థాయిలో మధిర నియోజక వర్గం, జిల్లా లో ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు విద్య సంస్థలలో సదస్సులు ప్రభుత్వం నిర్వహించాలని పూర్తి అవగాహన తీసుకురావాలని మాదకద్రవ్యాలు వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని పీడియాట్లు నమోదు చేయాలని యువతను కాపాడాలని ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు డివైఎఫ్ఐ జిల్లాలో ఈనెల 01 నుంచి ఆగస్టు 18 వరకు జిల్లాలో సదస్సులు ర్యాలీలు మరియు సంతకాలను సేకరణలు సేకరించి గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై యువతను మంచి దారిలో నడిపించేందుకు సయశక్తుల ప్రయత్నం చేస్తామని అన్నారు.

భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ ఐ పీ ఎస్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ తీసుకున్న నిర్ణయం మంచిది, గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలంటే జిల్లాలో ఉన్న అందరి సాకారం అవసరమని గంజాయి మొక్కలు నాటే వారిపై డ్రగ్స్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చట్టపరమైన కేసులు నమోదు చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తీసుకున్న గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం యువతను ఈ మాదక ద్రవ్యాల పై చెడు దారిన పట్టకుండా అందరి సహాయ సహకారాలు అవసరమని డివైఎఫ్ఐ నిర్వహించే సదస్సులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించే వారికి అండగా ఉంటాం : మున్సిపల్ వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 03/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించే స్వచ్ఛంద సంస్థలకు అండగా ఉంటామని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ఫ్రాంక్లి టెంపులు, ఇండియా రౌండ్ టేబుల్ వారి సహకారంతో అదనంగా నిర్మించిన తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించడం సంతోషంగా ఉందని వివరించారు. తరగతి గదుల నిర్మాణానికి ముందుకు వచ్చిన సంస్థలను అభినందించారు. ప్రభుత్వం సైతం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ గౌరగ్గ గర్గ రౌండ్ టేబుల్ శ్రీనివాస్, అజయ్ ముదాలి, నాగలక్ష్మి హరీష్ సేతు, హై స్కూల్ ప్రిన్సిపాల్ అలువెలు, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్.యాదగిరి, ఆర్.విశ్వనాథ్, స్కూల్ చైర్మెన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ ఫాం ను ప్రారంభించిన డిఆర్డిఓ



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 03(అక్షరం న్యూస్):

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా శనివారం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో పౌల్ట్రీ మదర్ యూనిట్ ను హనుమకొండ డిఆర్డిఓ పిడి నాగపద్మజ ప్రారంభించారు. ఒక్కో యూనిట్ కి రూ.2 లక్షల, 90 వేలు బ్యాంకు రుణం మంజూరు చేశామని తెలిపారు. ఒక యూనిట్ లో 2 వేల కోడి పిల్లలు ఉంటాయని, ఈ పథకం జిల్లాలోని ప్రతి మండలానికి ఒక యూనిట్ చొప్పున ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. మండలంలోని స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యురాళ్ల భాగస్వామ్యంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ అదనపు పీడీ సుదీర్, డిపిఎం లు ప్రకాష్, శ్రీకాంత్ మహిళా శక్తి అధికారి పూర్ణచందర్, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారిణి డాక్టర్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కలిసిన కుమార్ గౌడ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 03 : తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కే.జగదీశ్వర్ యాదవ్ ను శనివారం హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలోని కార్యాలయంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల కుమార్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్యతో మర్యాద పూర్వకంగా కలిసి అయనను శాలువాతో సన్మానించారు. అనంతరం జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎర్రోళ్ల కుమార్ గౌడ్ ఎన్నికైనందున నియమక పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసి యేషన్ జిల్లా కోశాధికారి ఏదునూరి ఉప్పలయ్య,బండి కుమార్,నూనెముంతల యాక స్వామి,బాల్నే పరుశురాం తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ వితరణ



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 03(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు, రూ.9 వేల విలువ గల వాటర్ డిస్పెన్సర్ ను ఉపాధ్యాయురాలు కె . ఇందిరా శనివారం వితరణ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేసిన ఇందిరా, ఇటీవల పదవి విరమణ పొందారు. తాను విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థుల సౌకర్యార్థం తన వంతుగా పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ ను అందజేసినట్లు తెలిపారు. వాటర్ డిస్పెన్సర్ అందించిన ఇందిరను, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ప్రభావతి అభినందించారు. ఇందులో ఉపాధ్యాయ బృందం సుకన్య, జ్యోతి, అగ్నిజ్యోతి, ఇందిరా, నాగలత, రామానుజ స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి పాలు శిశువులకు శ్రేయస్కరం, ఆరోగ్యకరం

- చొకుంట లోని అంగన్వాడీ కేంద్రం లో
- జరిగిన తల్లి పాల వారోత్సవాలు
- తల్లి పాల ఆవశ్యకత గుర్తి
- పిల్లల తల్లులకి, గర్భిణీ లకు వివరణ



చొప్పదండి/ కరీంనగర్ఆగస్టు 03(అక్షరం న్యూస్ )

తల్లి పాల వారోత్స వాలు చొప్పదండి మండలం లోని అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించారు. శిశువు లకి తల్లి పాలే శ్రేయస్కరము అని, అలాగే తల్లి పాలు శిశువు లకి ఆరోగ్యకరం అని గర్భిణీ లకు, అలాగే ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు అంగన్వాడీ టీచర్ ఆశా వర్కర్,విద్యార్థులు,పిల్లల తల్లిదండ్రులు గర్భిణీ లు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ పోటీలో ఓదెల మండలానికి బంగారు పథకాలు





ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 03(అక్షరం న్యూస్)

శనివారం జిల్లా పరిషత్ పాఠశాల ఎన్టిపిసి లో జగిన అథ్లెటిక్ పోటీల్లో 6 బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన

గోల్డ్ మెడల్స్అండర్ 14

అక్షయ్ కార్తీ ఓల్లె కిడ్స్ జావెలిన్ గోల్డ్ మెడల్

కొలిపాక అక్షర కిడ్స్ జావెలిన్ గోల్డ్ మెడల్

ముద్దమల్ల అజయ్ 400మీ రన్ గోల్డ్ మెడల్

అండర్ 16పెండెం అభినయ శ్రీ 400మీ రన్ గోల్డ్ మెడల్

వేల్పుల అక్షయ జావెలిన్ త్రో గోల్డ్ మెడల్

సైండ్ల శివ మణి జావెలిన్ త్రో గోల్డ్ మెడల్

సిల్వర్ మెడల్స్

ముద్దమల్ల అజయ్ కుమార్ కిడ్స్ జావెలిన్ సిల్వర్

దామ రిషి చరని కిడ్స్ జావెలిన్ సిల్వర్

రాయిల్ల రామ్ చరణ్ జావెలిన్ సిల్వర్

దాసరి పద్మయ జిల్లా పరిషత్ పాఠశాల కనగర్తి విద్యార్థులు జిల్లా స్థాయి లో 6 మెడల్స్ సాధించడం పాఠశాల కు గర్వకారణంగా ఉంది అన్న ప్రధానోపాధ్యాయులు వి రమేష్ . క్రీడా కారులకు వ్యాయామ ఉపాధ్యాయుడు విష్ణు శుభాకాంక్షలు తెలిపారు. మండలానికి పథకాలు సాధించిన విద్యార్థులకు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు విష్ణు శుభాకాంక్షలు తెలిపిన ఎంఈఓ రాజయ్య .గ్రామం లో క్రీడల పట్ల విద్యార్థులు యువతరం కనబరుస్తున్న ఆసక్తి ని చూస్తే రానున్న రోజుల్లో జాతీయ స్థాయి క్రీడల్లో కూడా గ్రామం పేరు వినపడేలా సాధన చేసి గ్రామ కీర్తిని పెంచాలి అని మాజీ వార్డు సభ్యులు దాసరి కుమార్ క్రీడాకారులకు ఫ్రూట్స్ అందించారు. ఈ సందర్భంగా ఏడవ తేదీన హైదరాబాదులో సరూర్నగర్ రాష్ట్రస్థాయి గూటిలో పాల్గొనడానికి అర్హత సాధించారని అన్నారు

## డిగ్రీ కళాశాలలో ద్వితీయ 8.9 జిపిఏ సాధించిన సంకీర్తనను అభినందించిన కరస్పాండెంట్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 03(అక్షరం న్యూస్)

డిదెల మండల కేంద్రంలో గల గీతాంజలి డిగ్రీకళాశాల విద్యార్థి కుందారపు సంకీర్తన ఇటీవల విడుదల చేసిన శాతవాహన యూని వర్సిటీ డిగ్రీ ఫలితాలలో నాల్గవ సెమిస్టర్ ద్వితీయ సంవత్సరం లో 8.9 సిపిఎ సాధించిన సంకీర్తనను కళాశాల కరస్పాండెంట్ రాజేశం అభినందించారు సందర్భంగా కరస్పాండెంట్ రాజేశం మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామని అన్నారు.

# అక్షరం ఎఫెక్ట్ తో స్పందించిన అధికారులు మొదలైన సంచార పశువైద్య అంబులెన్స్








ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 03 (అక్షరం న్యూస్) గత నాలుగు రోజుల కింద నిలిచిపోయిన సంచార పశు వైద్య అంబులెన్స్ పశువులకు అందని వైద్య సేవలు అనేక వ్యాధులతో మృతి చెందుతున్న పశువులు అని అక్షరం పత్రికలో వేసిన కథనానికి జిల్లా అధికారులు స్పందించి వెంటనే పశు సంచార వైద్య అంబులెన్స్ వాహనాన్ని త్వరగా సాంకేతిక లోపాలను సరిచేసి మళ్లీ గత రెండు రోజుల నుండి నియోజకవర్గంలో పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు సంచార పశు వైద్య అంబులెన్స్ నిలిచిపోయిన వార్త రాయడం వెంటనే అధికారులు స్పందించి మళ్లీ సేవలు చేస్తున్నందుకు అక్షరం పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రైతులు ఈ సందర్భంగా శనివారం ఓదెల మండలంలోనికొమిర గ్రామానికి వచ్చిన సంచార పశు వైద్య అంబులెన్స్ లో ఉన్న పశు వైద్యాధికారి. భార్గవి మాట్లాడుతూ వాహనంలో సాంకేతిక లోపం జరిగినందుకు చింతిస్తున్నామని పశువుల ఆరోగ్యమే మా బాధ్యత అని అన్నారు ఈ నేపథ్యంలో రైతులు కాల్ చేసిన ప్రతి రైతు ఇంటికి వెళ్లి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగినటువంటి మందులు ఇవ్వడం జరుగుతుందని నిర్భయంగా ఇప్పటినుండి ప్రతి రైతు 1962 కాల్ చేసిన వెంటనే పశు వులకు గొర్రెలకు బర్రెలకు మేకలకు అనేకమైనటువంటి మూగజీవాలకు ఆ ప్రాంతాలకు వెళ్లి వైద్యం అందిస్తానని అన్నారు.

# విప్లవమే లక్ష్యంగా....! పోరాటమే మార్గంగా...! ఎర్రజెండా బాటలో పయనించిన రాజయ్య...




- మన్యం అభివృద్ధి కోసం రాజయ్య పోరాటాలు అమరం.
- సిపిఐఎం అఖిలభారత నాయకులు సాయిబాబు
- నిస్వార్థ ప్రజా ప్రతినిధి సున్నం రాజయ్య
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య
- భద్రాచలం అభివృద్ధి రాజయ్య ఘనతే....!
- మచ్చ వెంకటేశ్వర్లు
- ఘనంగా సున్నం రాజయ్య 4 వ వర్ధంతి సభ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 3/ అక్షరం న్యూస్ : విప్లవమే లక్ష్యంగా పోరాటమే మార్గంగా చివరి క్షణం వరకు ప్రజా సంక్షేమం కోసమే నిలబడిన విప్లవ వీరుడు సున్నం రాజయ్య అని సిపిఐఎం అఖిలభారత నాయకులు ఎం సాయిబాబా స్పష్టం చేశారు. స్థానిక చందర్రావు భవనంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన మాజీ శాసనసభ్యులు సున్నం రాజయ్య నాలుగో వర్ధంతి సభకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాయిబాబు మాట్లాడుతూ పిన్నవయసులోనే ఎర్రజెండా పట్టిన రాజయ్య కడవరకు జెండాని వీడలేదని నరహంతకు నక్సలైట్లు ప్రాణాలను తీస్తామని బెదిరించిన బూర్జువ రాజకీయ నాయకులు కోట్ల రూపాయలు పదవులను ఆశ చూపిన నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి కడవరకు ఎర్రజెండాను మోసిన కమ్యూనిస్టు యోధుడు సున్నం రాజయ్య అని అన్నారు. దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదం ఇప్పుడు అన్యం పుణ్యం ఎరగని ఆదివాసుల ఇలాకైన మన్యంలో కూడా విస్తరిస్తుందని మతోన్మాద విష సర్పాలు ఏజెన్సీలో విస్తరించకుండా పోరాటమే రాజయ్యకి ఇచ్చే నివాళని సాయిబాబు స్పష్టం చేశారు.

### నిస్వార్థ రాజకీయ నాయకుడు సున్నం రాజయ్య

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

సర్పంచి నుండి ఎమ్మెల్యే దాకా సుదీర్ఘకాలం పాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన సున్నం రాజయ్య ఏనాడు తన వ్యక్తిగత స్వార్థం కోసం ఆలోచించలేదని తన జీవితం మొత్తం భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం సైకిల్ యాత్రలు చేసిన పోలవరం ముంపు నుండి భద్రాచలం నియోజకవర్గం కాపాడాలని సుదీర్ఘ దూరం పాదయాత్ర చేసిన నియోజవర్గాని ముక్కలుగా విభజించవద్దని ఆమరణ నిరాహార దీక్ష చేసిన అది ఒక్క సున్నం రాజయ్యకే సాధ్యమని కనకయ్య అభిప్రాయపడ్డారు. కరోనాకాలంలో తన ప్రాణాలకి ప్రమాదం తెలిసిన ప్రజాసేవకే ప్రాధాన్యతీస్తూ కరోనా కాటు కి బలి అయ్యారని కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గెలుపోటములు కమ్యూనిస్టు పార్టీకి సహజమేనని ఓట్లు వచ్చినా రాకపోయినా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే సున్నం రాజకీ మనం ఇచ్చే నిజమైన నివాళి అని రాజయ్య ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కనకయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### రాజయ్య కృషితోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి.. మచ్చ వెంకటేశ్వర్లు సిపిఐఎం నియోజకవర్గ కన్వీనర్

9 మండలాలతో కూడిన అతిపెద్ద నియోజకవర్గం లో ఉన్న భద్రాచలం సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత సున్నం రాజయ్యకే దక్కుతుందని సిపిఐ ఎం భద్రాచలం నియోజకవర్గం అన్నారు. సున్నం రాజయ్య 15 సంవత్సరాలపాటు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చెక్ డ్యాములతో పాటు ఆదివాసి గిరిజన గ్రామాలకు రోడ్లు విద్యుత్తు విద్యా వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని గుర్తు చేశారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుండి కాపాడేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద అనేకసార్లు ప్రస్తావించి పట్టణానికి కరకట్టను సాధించిన ఘనత సున్నం రాజకీయ దక్కుతుందని భద్రాచలంలో 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయించి భద్రాచల నియోజకవర్గానికి ప్రభుత్వ వైద్యం అందరికీ అందరూ ఉండేలా కృషి చేశారని స్పష్టం చేశారు. జూలై ఆగస్టు నెలలో వచ్చే వరదల సందర్భంలో బాధితులకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ నిర్వాసితుల పక్షాన నిలబడ్డ సున్నం రాజయ్య లేని లోటు గత ఐదు సంవత్సరాల కాలంలో వరదల సందర్భంగా స్పష్టంగా కనబడుతుందని మచ్చ అన్నారు. కరోనాకాలంలో రాజకీయ నాయకులందరూ తమ వ్యక్తిగత ప్రాణాలను కాపాడుకునే పనిలో ఉంటే రాజయ్య మాత్రం ప్రాణాలను తెగించి ప్రజాసేవ చేస్తూ కరోనాతో మృతి చెంది ఈ ప్రాంత ప్రజల మదిలో అమరజీవిగా నిలిచారని అటువంటి మహనీయుడు బాటలో పయనించడం నేటితరం యువత పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లోని రాజయ్య స్తూపం వద్ద నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జిఎస్ శంకర్రావు ప్రసంగించగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి చుక్కా మాధవరావు యు జ్యోతి జీవనజ్యోతి లక్ష్మీకాంత్ భూపేందర్ నాగరాజు కుంజా శ్రీనివాస్ కొరడా శ్రీనివాస్ ఎం వి ప్రసాద్ రావు ఎం వి ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.
- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 3 /అక్షరం న్యూస్ : పట్టణంలోని శనివారం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ రూల్స్ మరియు డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించాము.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఏస్.మధు ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు.




చాలావరకు రోడ్డు ప్రమాదాలు అతివేగం ట్రాఫిక్ నియమాలు పాటించుట పోవడంతో జరుగుతున్నాయని అన్నారు. చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరగడానికి ముఖ్య కారణం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లు నడిపే వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోకపోవడం వలన మరణాల సంఖ్య పెరుగుతుందని అన్నారు.

కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా హెల్మెట్ , సీటు బెల్ట్ ధరించాలని వాహనదారులను కోరారు. అలాగే చిన్నపిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా ఉండాలని అన్నారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్ అంధకారంగా మారే అవకాశం ఉందని విద్యార్థులు మారకతవ్యారకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా క్రమశిక్షణతో బాధ్యతయుతంగా ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ రామకృష్ణ , రమేష్ కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.వెంకటేశ్వరావు, ఎన్.ఎస్.పి. ఓ ఆనంద బాబు అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, జి.బాలకృష్ణ, తోట, జయప్రసాద్, మాన్సింగ్సామాజిక కార్యకర్త కొప్పుల .మురళి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ నూతన చైర్మన్ లతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం..



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

నూతనంగా బాధ్యత లు స్వీకరించిన వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ చైర్మన్ లతో శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు.సచివాలయంలోని వ్యవసాయ శాఖ సెక్రటరీ ఛాంబర్ లో సంబంధిత కార్పొరేషన్ చైర్మెన్ లు ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ఫిషరి డెవలప్మెంట్ చైర్మన్ అవినాష్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, టి.జి. కో ఆఫరేటివ్

కార్పొరేషన్ చైర్మన్ మోహన్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ

వ్యవసాయ అనుభవం.. రైతు బిడ్డలను తమ శాఖ అనుబంధ కార్పొరేషన్ చైర్మన్ లు గా రావడం సంతోషమన్నారు. రైతు ను రాజు చేసే ప్రభుత్వ కృషి లో నూతన చైర్మన్ ల అనుభవం ఉపయోగ పడుతుందన్నార నూతన చైర్మన్ లకు మంత్రి తుమ్మలశుభాకాంక్షలు తెలిపారు.మీ కార్పొరేషన్ ల పరిధిలోని సంబంధిత

ఎమ్. డి లు,అధికారులు సమన్వయం తో పని చేసి మెరుగైన ఫలితాలు,లాభాలతో రైతు కు న్యాయం జరిగేలా ..ప్రభుత్వం కు మంచి పేరు వచ్చేలా చూడాలని ఆకాంక్షించారు.అన్ని రకాల పంటలకు తెలంగాణా నేల అనుకూలంగా ఉంటుంది. బహుశా దేశంలో ఏ రాష్ట్రానికి ఈ ప్రత్యేకత లేదు. సీజన్ల వారిగా ముందుగానే శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని, అందుకు తగ్గట్టుగా రైతులను వ్యవసాయానికి మేలు చేసి రైతన్నకు భరోసా ఇచ్చేలా పని చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. చైర్మన్ లు ,అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి ఉత్పత్తి పెంచి వ్యవసాయశాఖకు మంచి పేరు తేవాలి. వ్యవస్థలో, శాఖాపరంగా ఉన్న లోపాలను సవరించుకొని రైతులకు సంక్షేమానికి అధికారగణం పాటుపడాలి అన్ని తెలిపారు.ఈ సమావేశంలో సెక్రటరీ రఘునందన్ రావు,ఎమ్. డి. లు హెచ్ఓడీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 5 న పాల్వంచలో జిల్లా సినియర్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ .......

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5 వ తేదీ సోమవారం ఉదయం 8 నుండి పాల్వంచ ,శ్రీనివాస

కాలనీ ,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ నందు జిల్లా సినియర్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు.ఈ ఎంపికలు స్త్రీ ,పురుషులకు మరియు

23 సంవత్సరాల లోపు బాల ,బాలికలు లకు 100 ,400 ,800 ,1500 , 3000, 5000 మీటర్లు, పరుగు పందెం , అంశాలలో పోటిలు నిర్వహిస్తారని .ఈ పోటిలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 10 వ తేదీ లో మెదక్ లో జరుగనున్న రాష్ట్ర పోటీలకు పంపుతామని తెలిపారు .కావున జిల్లా లోని క్రిడాకారులు ఈ నెల 5 న ఉదయం 8 గంటల కు అథ్లెటిక్ కోచ్ పి.నాగేందర్ , 9963659598 సంప్రదించాలని తెలిపారు.

## ఖమ్మం మార్కెట్ ను నూతన హంగులతో తీర్చిదిద్దాలి..

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష..

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీని ఆధునీకరించడానికి చేపట్టాల్సిన చర్యల

మీద మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సచివాలయంలో మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఖమ్మం మార్కెట్లో ప్రస్తుతం సుమారు 72 వేల బ్యాగుల నిల్వ సామర్థ్యం ఉండగా, ఆధునికరించడంతో ఈ సామర్థ్యాన్ని 1.37 లక్షల బ్యాగుల వరకు పెంచుకోవచ్చు. అంతేకాకుండా ఒపెన్ ఏరియాలలో నిల్వ ఉంచే అవకాశాన్ని కూడా కలిగించవచ్చు. దాని వలన మరో 1.20 లక్షల బ్యాగుల సామర్థ్యాన్ని కలిగించవచ్చు. ఖమ్మం మార్కెట్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో డిజైన్ చేసి, నూతన సాంకేతికతతో దేశంలోనే అగ్రగామి మార్కెట్ గా తీర్చిదిద్దేలా ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా రైతులకు మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు పర్యావరణహితంగా మార్చి సౌరపానెల్ ఏర్పాటు చేసే విధంగా మరియు నీటి సేకరణ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ రైతులకు ఉత్తమ వాణిజ్య సదుపాయాలు అందించే స్థాయిలో అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలను రూపొందించాలని, రైతులకు లాభం చేకూరే విధంగా పరిష్కారాలను రూపొందించాలని, ఖమ్మం మార్కెట్ ను దేశంలోనే ఆదర్శవంతమైన మార్కెట్ గా తీర్చిదిద్దాలని, ఆధునికరణ పనులు వేగంగా మొదలుపెట్టాలని అధికారులను అదేశించారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 03(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. మండలంలోని కొప్పూరు, విశ్వనాథ కాలనీ, భీమదేవరపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో వివిధ కారణాలతో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి ప్రజలతో ముచ్చటించారు. గ్రామాల్లో ఉండే సమస్యలను పలువురు, మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- సీఎంఆర్ఎఫ్ ను ఏర్పాటు చేసి పేద ప్రజల పట్ల తన మమకారాన్ని చూపిన నాటి ప్రధాని ఇందిరా గాంధీ
- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



కొడకండ్ల,ఆగస్ట్03(అక్షరం న్యూస్):ప్రజా సంక్షేమం,ప్రజల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యమని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.శనివారం రోజున కొడకండ్ల మండలం మొండ్రాయి,హక్య తండ, ఏడునూతుల,కొడకండ్ల గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.హక్యనాయక్ తండాలో అమ్మ ఆదర్శ పథకం ద్వారా ఏర్పాటు చేసిన నీటి కుళాయిని ఎమ్మెల్యే ప్రారంభించి స్థానిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన దుస్తులను ఆమె విద్యార్థులకు పంపిణి చేశారు. మొండ్రాయి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చోటు సంపాదించిన శ్రావణి,మానస,అనిల్ విద్యార్థుల పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తూ మండలంలో 46మంది వివిధ రకాల అనారోగ్యాలతో ఇబ్బంది లేదురుకుంటున్న దృష్ట్యా సుమారు పదకొండున్నర లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి ఆయా కుటుంబాలకు ఆర్థిక చేయూతను కల్పించామన్నారు.నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ భారత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ ను ఏర్పాటు చేసి పేద ప్రజలపట్ల తన మమకారాన్ని చూపెట్టారని ఎమ్మెల్యే అన్నారు.ప్రజారోగ్య వైపరీత్యాలకు ఆపన్న హస్తమందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.వర్షాకాల ప్రభావం తో విష జ్వరాలు ప్రభలే అవకాశ మున్నందున ప్రజలు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శనివారం రోజున శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్.కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ,పాలకుర్తి నియోజక వర్గం యూత్ నాయకులు రాజేష్ నాయక్,టౌన్ అధ్యక్షులు రవీందర్, అబ్దుల్లా,సోమనరసయ్య,దేశగాని నాగరాజు,వెంగళరావు,బిక్షపతి, అందె శ్రీ వర్ణ, రమేష్, కలీం, అంజయ్య,సునీల్ రెడ్డి,దూదిమెట్ల యాకేష్ యాదవ్,బత్తుల వెంకన్న, మనోహర్,పసునూరి మధుసూదన్, దూలం సతీష్,దేశగాని కుమార స్వామి,ఉపేందర్,మార్గం వంశీకృష్ణ, సుమన్,కనకయ్య,శ్రీకాంత్,అమ రేందర్ రెడ్డి,యాకయ్య అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు,గ్రామ యూత్ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుని సన్మానించిన జర్నలిస్టులు..



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుని జర్నలిస్టులు సన్మానించారు. శనివారం ఎంపీపీ ఆత్మీయ వీడ్కోలు సభ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు హాజరై ఎంపీపీని శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు

ఎండి బహదూర్, గుడిపల్లి నారాయణ, గొడ్ల బాబురావు, దేవ బత్తిని సీతారాములు, జి ప్రశాంత్ చెర్రీ, యోగానంద రావు, శ్రీనివాసరావు, ఇశ్రాయేలు, మస్తాన్, తదితరులు ఉన్నారు.

## వెంకటేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే...



మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్టు,03( అక్షరం న్యూస్ ):

మెదక్ జిల్లా నర్సాపూర్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ తొంట వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని సంతాపం తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 03 :

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో 45 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివార పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మారజోడు రాంబాబు, బొల్లం అజయ్ ణికంఠ, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, కోళ్ల రవిగౌడ్, గాదేమహేందర్ రెడ్డి తాటికొండ వెంకటేష్ యాదవ్, లోనే శ్రావణ్ కుమార్, బిర్రె మధు, రంగు రాజు, వడ్లకొండ శివప్రసాద్, నీలం యువరాజ్, జీడి కంటి రాజ్ కుమార్, కడారి రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోనే తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుకి ప్రత్యేక గుర్తింపు..

వీడ్కోలు సభలో సత్తుపల్లి

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య..





ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలోని తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రత్యేక గుర్తింపు సాధించారని, అటువంటి నాయకులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆత్మీయ వీడ్కోలు సభ తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో మహాలక్ష్మమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సండ్ర మాట్లాడుతూ జిల్లాలో జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎంపీపీ తల్లాడ మండల అభివృద్ధి కోసం జడ్పీలో అనేక ప్రశ్నలతో అవగాహనతో అన్ని శాఖల అధికారులపై గళం విప్పే వారని గుర్తు చేశారు. ఆనాడు అధికార

పార్టీ పక్షంలోనే ఉంటూనే విపక్షంలో ఉన్నట్లు అధికారులను నిలదీశాడని అన్నారు. దీంతో తనకు అనేకసార్లు జిల్లా అధికారుల నుండి ఫోన్లు వచ్చాయని తెలిపారు. అభివృద్ధి చేయాలనే తపన ఆయనకు నిండుగా ఉందన్నారు. తల్లాడ మండలంలో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నాయకుడిగా ఏ పాత్రలోనైనా ఆయన సుదీర్ఘంగా, విజయవంతంగా పోషిస్తాడని ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సండ్రా ఎంపీపీతో పాటు పలువురు ఎంపీటీసీలను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పెనుబల్లి ఎంపీపీ అలేఖ్య, కల్లూరు జడ్పిటిసి బోడెంపూడి అజయ్ కుమార్,తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల,బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, కార్యదర్శి వెంకట్ లాల్, జిల్లా నాయకులు దిరిశాల దాస్ రావు, మున్సిపాలిటీ చైర్మన్ మహేష్, గ్రంథాలయ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, గ్రామాల ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5న తల్లాడలో ప్రజాప్రతినిధులకు వీడ్కోలు సమావేశం..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

ఈనెల 5వ తేదీన తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసినట్లు

ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమయ్యే సమావేశానికి తల్లాడ మండలంలోని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జెడ్పిటిసి దిరిశాల ప్రమీల తో పాటు మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు హాజరు కావాలని తెలిపారు. వారికి ఆత్మీయ వీడ్కోలు సభతో పాటు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రజా ప్రతినిధులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ పరీక్ష శిబిరం

జనగామ జిల్లా / రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు03 : లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత డయాబెటిస్ పరీక్ష శిబిరం ఏర్పాటు చేయగా జోన్ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్ గుప్తా హాజరై ప్రారంభించారు. 320 ఎఫ్ జిల్లా పూర్వ గవర్నర్ లయన్ జాన్ బన్ని, రఘునాథపల్లి క్లబ్ సభ్యులు దుదిల్ల రాజేందర్ గుప్తాల జన్మదినం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ తెలిపారు.ఇటీవల కాలంలో షుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది అని ఎప్పటికప్పుడు ఆహారంలో నియమాలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు.అంతే కాకుండా షుగర్ వ్యాధితో బాధపడేవారు వాకింగ్, జాగింగ్ చేస్తూ షుగర్ అదుపులో ఉండేందుకు చిట్కాలు పాటించా లని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజు గౌడ్, పూర్వ అధ్యక్షులు శంకర్ రెడ్డి,లక్ష్మణ్,కూరెల్లి వేదకుమార్,త్రెసారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ వరంగల్ ఎన్పీడీసీఎల్ సిఎండి శ్రీ వరుణ్ రెడ్డి ని కలిసిన సిఐటియు

ఖమ్మం జిల్లా ప్రతినిధి బృందం, కార్యదర్శి ఎం ప్రసాద్..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)



విద్యుత్ శాఖ వరంగల్ ఎన్పీడీసీఎల్ సిఎండి శ్రీ వరుణ్ రెడ్డి ని కలిసి పలు విషయాల మీద వినతి పత్రాన్ని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రతినిధి బృందం మరియు కార్యదర్శి ఎం.ప్రసాద్ లు అందించారు. వీటిల్లో ప్రధానంగా అన్ని కేడర్ల ప్రమోషన్లు ఇచ్చిన తర్వాతే ట్రాన్స్ఫర్ ఇవ్వాలని కోరారు . అలాగే ఈ నెలలో (ఆగస్టు) ట్రాన్స్ఫర్లు ప్రమోషన్లు రెండు ఉంటాయని ఎన్పీడీసీఎల్ సిఎండి కి వివరించారు . పీస్ రేటు కార్మికులైన బిల్లు కలెక్టర్లు మీటర్ రీడర్లు ఎస్ పి యం స్టోరు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని , అన్ మాన్ లనూ ఆర్టిజన్ గా గుర్తించాలని కోరడమైనది . ఆర్టిజన్ల కన్వర్షన్ , చేయాలని , ఖాళీలను భర్తీ చేయాలని , జేఎల్ఎం , జూనియర్ అసిస్టెంట్ కొత్త పోస్టులు వెంటనే ఇవ్వాలని కోరుతూ , కార్మికుల మీద పని భారం ఎక్కువగా ఉందని సబ్ స్టేషన్ లో కార్మికుల కొరత ఉందని తెలియజేయడం జరిగింది . సిఎండి సానుకూలంగా స్పందించి కొద్ది రోజుల్లోనే కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పడం జరిగిందని యూనియన్ నాయకులు తెలియజేశారు. సీఎండీ ని కలిసిన వారిలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలువల స్వామి , కంపెనీ అధ్యక్షులు జి.ఆంజనేయులు , వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరాజు , కార్యదర్శి ఎం.ప్రసాద్ , ట్రెజరర్ కుమారస్వామి , వరంగల్ కార్యదర్శి ఎల్ శ్రీనివాస్ , రాచకొండ శ్రీనివాస్ , వెంకటరమణ , కోటి , గంటా శ్రీనివాస్ , బుల్లెట్ ఆంజనేయులు , కోసునూరి శ్రీను , వర్మ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్ పీడీసీఎల్ కంపెనీ కమిటీకి సమావేశం అధ్యక్షులు జి ఆంజనేయులు అధ్యక్షతన జరిగినది. సమస్యల మీద చర్చించడం జరిగింది. రాబోవు రోజులలో సమస్యల మీద రాజీలేని పోరాటం చేయాలని , ప్రైవేటీకరణ వ్యతిరేఖ తీర్మానం చేయటం జరిగిందని కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్ పేర్కొన్నారు.

## 10 లక్షల 75 వెయ్యిల ఎల్ ఓ సి లను అందజేసిన ఆవుల రాజిరెడ్డి...



మెదక్, బ్యూరో, నర్సాపూర్,ఆగస్టు,03( అక్షరం న్యూస్ ):
నర్సాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కౌల్చారం మండలం రంగంపేట చెందిన స్వప్న కౌడిపల్లి మండల ముట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన గోపాల్ కోటల గ్రామానికి చెందిన శ్రీను చికిత్స నిమిత్తం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కాగా 10 లక్షల 75 వెయ్యిల ఎల్ ఓ సి లను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదగా వివిధ మండల వారిగా ఎల్ఓసి లను అందజేశారు.పాల్గొన్న వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు03:
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలనిఆపార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు, శనివారం రఘునాథపల్లి మండల కార్యవర్గ సమావేశం స్థానిక ప్రైవేట్ గార్డెన్ లో బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ గారి అధ్యక్షతన నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డా. ఆరుట్ల దశమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఊడుగుల రమేష్ లు హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిజెపిని 8 సీట్లలో గెలిపించి మరో 8 సీట్లలో రెండో స్థానంలో నిలబెట్టి భవిష్యతు బిజెపిదే అని నిరూపించారు అన్నారు.కాంగ్రెస్ ఆరు నెలల పాలనలోనే తెలంగాణ ప్రజలకు విసుగు చెందారు అని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించడానికి బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావేటి ముత్యాలు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,బిజెపి జిల్లా కార్యదర్శి వల్లాలఉపేందర్,జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్,మాజీ మండల అధ్యక్షులు వల్లాల వెంకటేష్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దైతల రంజిత్,వల్లపు తిరుమల్ ప్రసాద్,యువమోర్చ మండల అధ్యక్షులు బోళ్ళ రాజ్ కుమార్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి బోల్ల అఖిల్, బిజెపి మండల అధికార ప్రతినిధి తోట మహేష్,చెవ్వ రాజు,నరేందర్,కొమురెల్లి,వీరోజి,బాల్నె బిక్షపతి,చందర్ నాయక్,భాస్కర్,లక్ష్మణ్,జంపి,గణేష్,నిఖిల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన..





ఖమ్మం/తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)
పాలేరు :కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలో సూర్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని, రాజుపేటలో విజయ రెడ్డి కుటుంబాన్ని, జుజ్జుల్ రావుపేటలో శేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డి కుటుంబాలను, కూసుమంచిలో చెన్ను వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక ఉచిత క్యాంపు పోస్టర్ ను రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నేలకొండపల్లి మండలంలో చావా లెనిన్ బాబు దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించారు. అనంతనగర్ లోని గురుకుల పాఠశాలలో పియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలోని సాయిగణేష్ నగర్ లో గల క్యాంపు కార్యాలయంలో నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలిశారు.

# చివరి ఆయకట్టుకూ సాగు నీరందిస్తాం..

- మాది రైతు పక్షపాత ప్రభుత్వం
- అందుకే వరుణదేవుడు కరుణించి.. ప్రాజెక్టులు నింపి దీవించాడు
- కేసీఆర్ ధరణి తో రైతులు పదేళ్ల గోస పడ్డారు
- సాగు భూముల పరిష్కారానికి ఆదర్శంగా మేము త్వరలో కొత్త పథకం ప్రారంభిస్తాం ...
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- పాలేరు రిజర్వాయర్ నుంచి పాతకాల్వకు,
- భక్త రామదాసు ప్రాజెక్టు నుంచి ఆయా మండలాలకు సాగు జలాలు విడుదల చేసిన శీనన్న





ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)
కూసుమంచి:ఈ వ్యవసాయ సీజన్ కాలానికి ఆయకట్టు పరిధిలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన పాలేరు రిజర్వాయర్ వద్ద కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎన్నెస్పీ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి గేటు ఎత్తి పాతకాల్వకు జలాలు విడుదల చేశారు. అనంతరం ఎర్రగడ్డ వద్ద భక్త రామదాసు ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాజెక్టు పరిధిలోని మండలాల కు సాగునీరు విడుదల చేశారు. ఇక్కడ ప్రాంగణంలో మొక్క నాటాక.. మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక.. దేవతల దీవెనలు కూడా దక్కి..మంచి వర్షాలు కురిశాయని, కృష్ణా పరివాహక పరిధిలో శ్రీశైలం నిండిందని, నాగార్జున సాగర్ పూర్తి దశకు చేరిందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జూలై చివరి నాటికి నాగార్జునసాగర్ లోకి ఈ స్థాయిలో జలాలు చేరలేదని అన్నారు. సాగర్ కాల్వ వెంట లోటుపాట్లు తెలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎన్ ఎస్ పీ అధికారులను ఆదేశించారు.

### రైతులకు మేలు చేయాలన్నదే మా లక్ష్యం..

రాష్ట్రంలోని రైతులకు మేలు చేయాలని, వారిని రాజులను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్షమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అందుకే రూ.31 వేల కోట్లతో రుణమాఫీని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో ఇంత తక్కువ కాలంలో సాగుదారుల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వ%శీ% మరొకటి లేదని తెలిపారు.

### అప్పుడంతా భారమే..

గత బీఆర్ఎస్ పాలనలో రూ. 7లక్షల 16 వేల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని మంత్రి పొంగులేటి విమర్శించారు. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉండేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోజుకు 16, 17 గంటలు కష్టపడుతూ.. ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నామని అన్నారు.

### ధరణి.. ఇక బంగాళాఖాతంలోకే..

గత ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలిసి.. రైతులను నిలువునా ముంచేలా.. ధరణి ని ప్రవేశపెట్టి రైతులను గోస పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక దీనిని బంగాళాఖాతంలో కలిపేస్తామని.. అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రకటించారని.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తమ ప్రభుత్వం జాతీయ స్థాయిలో సర్వే చేపట్టి.. అందరికీ ఆమోదయోగ్యంగా.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే సరికొత్త పథకాన్ని త్వరలోనే ప్రవేశపెడతామని ప్రకటించారు.

ఈ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, బోడా మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకటరెడ్డి, మంకెన వాసు, రామిరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చేతుల మీదుగా 101 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**వంద పడకల ఆస్పత్రి తిరుమలాయపాలెంలోనే కడతామని హామీ ..**





ఖమ్మం/తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)
తిరుమలాయపాలెం: పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ తమ ప్రభుత్వ పాలన సాగుతో%శీ%దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయం లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 101 మందికి రూ.28 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ తమ పాలన సాగుతోందని అన్నారు. వామపక్ష పార్టీల నాయకులు మంత్రిని కలిసి వంద పడకల ఆస్పత్రి ని ఇక్కడే నిర్మించాలని విన్నవించగా.. మంత్రి వెంటనే స్పందిస్తూ ముందుగా ప్రకటించినట్లుగా ఇక్కడే నిర్మిస్తామని, మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని మంజూరు చేస్తామని అభయమిచ్చారు. మండల కార్యాలయ ఆవరణలో ఖాళీ స్థలంలో షాపింగ్ మాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, మద్దినేని స్వర్ణ కుమారి, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ బోడా మంగీలాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, రామ సహాయ%శీ% అరవింద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హిమమ్ నగర్ లో లింక్ కెనాల్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..





ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్)
ఏన్కూరు మండలంలోని హిమాంనగర్ గ్రామంలో సీతారాం ప్రాజెక్ట్ లింకు కాలువ పనులను శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ కాంట్రాక్టర్లు పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు నెలలో సంపూర్ణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రారంభానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారని, త్వరత గతిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇరిగేషన్ అధికారులతో పలు విషయాలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ఉన్నారు.

# చిత్రోదయం

## కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి

**నవీన్ పోలిశెట్టి తాజా వీడియో విడుదల**



జాతిరత్నాలు ఫేమ్ హీరో నవీన్ పొలిశెట్టికి ఇటీవలే అమెరికాలో యాక్సిడెంట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆయన చేతికి,కాలికి ఫ్రాక్చర్ అయింది. తనకు జరిగిన ప్రమాదంపై, తాను ఉన్న పరిస్థితిపై తన ఫ్యాన్స్ కోసం ఇటీవలే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదం నుంచి..కోలుకునే పక్రియ కాస్త నెమ్మదిగా సాగుతోందని నవీన్ పోలిశెట్టి వెల్లడించారు. తాజాగా నవీన్ పొలిశెట్టి అభిమానుల కోసం చేతికి కట్టుతో ఉన్న కొత్త వీడియోను షేర్ చేశాడు. 'లైఫ్ ఒక జిందగీ అయిపోయింది..త్వరలో కలుద్దాం జానే జిగర్స్' అంటూ క్యాప్షన్ తో ప్రస్తుత హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. 'సింగిల్ హ్యాండ్ గణెళిశ్' అంటూ వెంకటేశ్ చెప్పిన డైలాగు..'చెయ్యి చూశావా ఎంత రఫ్‌గా ఉందో' అని చిరంజీవి చెప్పిన డైలాగులను టీవీలో పెట్టుకొని తనను తానే ట్రోల్ చేసుకుంటూ నవ్వులు పూయించారు. అలాగే మరికొన్ని మీమ్స్ తో ఫ్యాన్స్ ను నవ్వించే ప్రయత్నం చేస్తూనే ప్రస్తుతం తాను పడే కష్టాన్ని చూపెట్టాడు. ఇక చివర్లో 'జీవితంలో వచ్చిన కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి. 'హాస్యమే మనకు ధైర్యాన్నిస్తుంది. మీ అందరినీ నవ్వించడం నాకెంతో ఇష్టం. పూర్తిగా కోలుకున్న తర్వాత బిగ్ స్క్రీన్‌పై మీ అందరినీ కలుస్తాను' అని వీడియోలో రాసుకొచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇటీవలే మిస్ శెట్టి మిస్టర్ పిలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నవీన్ డీసెంట్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తరువాత అనగనగా ఒకరాజు అనే సినిమా చేస్తున్నారు నవీన్. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో లేటెస్ట్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా కాకుండా మరో రెండు క్రేజీ సినిమాలను కూడా లైన్లో పెట్టాడు నవీన్ పోలిశెట్టి.

## సోషల్ మీడియా ట్రోల్స్ పట్టించుకోను

**మనసులో మాట చెప్పిన బ్యూటీ జాన్వీ**



తనపై ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్‌లో వచ్చే ట్రోల్స్ గురించి తన సోదరి చెప్పేవరకు తెలియదని బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అన్నారు. తాజా చిత్రం 'ఉలర్ఝ్' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వీటిపై స్పందించారు. 'నాకు సోషల్ మీడియా అంటే భయం. దానికి దూరంగా ఉంటాను. 'రెడిట్‌లో చాలా మంది నిన్ను ట్రోల్ చేస్తున్నారు అక్క' అని ఖుషీ చెప్పే వరకు నాకు తెలియదు. వాటిని చూశాక ఎలా స్పందించాలో అర్థంకాలేదు. అందులో దారుణమైన ట్రోల్స్ కూడా ఉన్నాయి. వాటిని నేను పట్టించుకోను' అని చెప్పారు.గతంలోనూ జాన్వీ ఆన్‌లైన్ వేదికగా స్టార్ కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై పలుసార్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడిన వాళ్లే.. రేపు తిడతారు. మనకు తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం ఎందుకు' అని అన్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ 'ఉలర్ఝ్' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.

## మా రెమ్యూనరేషన్ కాదు..హీరోలను అడగండి



బాలీవుడ్ అగ్ర నటులు అజయ్ దేవగణ్, టబు ప్రధాన పాత్రల్లో నటించిన ప్రేమకథా చిత్రం 'ఔర్ మే కహా దమ్ థా'. ఈ సినిమాకు నీరజ్ పాండే దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే రీసెంట్‌గా ఈ సినిమా ప్రమోషన్‌లో పాల్గొన్న టబు పారితోషికం వ్యత్యాసాలపై గట్టిగా స్పందించింది. ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక రిపోర్టర్ ఈ సినిమాకు మీ రెమ్యూనరేషన్ ఎంత అని అడుగుతాడు. దీనిపై స్పందించిన టబు ప్రతిసారి ఈ ప్రశ్నను హీరోయినులను మాత్రామే ఎందుకు అడుగుతారు. నిర్మాతలను అడగవచ్చు కదా! అలాగే మీకు మాత్రమే ఎందుకు ఎక్కువ రెమ్యూనరేషన్ ఇస్తున్నారు అంటూ హీరోలను కూడా అడగవచ్చు కదా? ఇలా మీరు అడిగితే ఇలాంటి విషయంలో ఎన్నో మార్పులు వస్తాయి అని టబు తెలిపారు. రీసెంట్‌గా బాలీవుడ్‌లో క్రూ అనే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. కరీనా కపూర్, టబు, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం రూ.100 కోట్ల వసుళ్లను రాబట్టింది. మరోవైపు ఇప్పటికే అజయ్‌తో కలిసి టబు హిందీ 'దృశ్యం'తో పాటు దే దే ప్యార్ దే సినిమాలో నటించారు. ఇక 'ఔర్ మే కహా దమ్ థా' చిత్రంలో వీరి కాంబో రిపీట్ అవుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చిన్న వయసు నుంచే ఇష్టాన్ని పెంచుకున్న కృష్ణ(అజయ్), వసుధ (టబు)లు ఒకరంటే ఒకరికి ప్రాణం ఉండి ఎందుకు విడిపోయారు? మళ్లీ తిరిగి కలిశారా? లేదా? విడిపోయిన తర్వాత వారి జీవితాల్లో వచ్చిన మార్పులు ఏమిటి? అనే ఆసక్తికర అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది.

## సూర్య కంగువతో పోటీపడలేరు: నిర్మాత




శివ దర్శకత్వంలో సూర్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'కంగువా' రెండు భాగాలుగా ఇది రానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్ర నిర్మాత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాపై అంచనాలను పెంచారు.అక్టోబర్ 10న ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇదే తేదీన మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ పోటీపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ మాట్లాడుతూ.. 'కంగువ' కంటెంట్ గురించి తెలియదు కాబట్టి.. దీని మొదటి భాగం వచ్చే తేదీకి మరికొన్ని సినిమాలు విడుదలయ్యే అవకాశం ఉంది. కానీ, 'కంగువ2'తో మాత్రం ఎవ్వరూ పోటీకి రాలేరు. ఈ విషయాన్ని నమ్మకంతో చెబుతున్నాను. సినిమా కంటెంట్ అంత బలమైనది' అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. గతంలోనూ నిర్మాత సినిమా ఫలితంపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రూ.1000 కోట్లు సాధించడమే లక్ష్యమన్నారు. సీక్వెల్‌కు కథ సిద్ధంగా ఉందన్నారు. పార్ట్ 1 విజయం ఆధారంగా సీక్వెల్ ఎ÷-లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు.

## రాజమౌళి..లెజెండ్ డైరెక్టర్

**ప్రముఖుల అభినందనలు**

రాజమౌళి వ్యక్తిగత, సినీ కెరీర్‌పై ఇటీవల దిగ్గజ ఓటీటీ సంస్థ నెట్‌ప్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్'టైటిల్‌తో ఓ డాక్యుమెంటరీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాఘవ్ ఖన్నా దీనిని రూపొందించారు. ప్రస్తుతం నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో రాజమౌళి వ్యక్తిగత జీవితాన్ని, సినిమాల రూపకల్పన వెనుక జరిగిన మేకింగ్ విషయాలను చూపించారు. రాజమౌళితోపాటు వారి ఫ్యామిలీ మెంబర్స్, హీరోలైన ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానాలతో జక్కన్నతో వర్క్ ఎక్స్ పీరియన్స్‌ను చూపించారు. 'మగధీర' గురించి రామ్ చరణ్, తన స్టూడెంట్ నెం.1, సింహాద్రి గురించి ఎన్టీఆర్ ఆసక్తికరమైన సంగతులు చెప్పుకొచ్చారు. సినిమాల పరంగా రాజమౌళి ఫ్యామిలీ బ్యాగ్రౌండ్.. దర్శకుడిగా అతని కెరీర్ ఎలా ప్రారంభమైందనేది మొదలు సినిమాలకు ఏ ఫిల్మ్ బై ఎస్. ఎస్. రాజమౌళి అనే ట్యాగ్‌లైన్ పెట్టే స్థాయి వరకు ఎలా ఎదిగారనే విషయాలను రాజమౌళి చెప్పుకొచ్చారు. అలానే రాజమౌళి తనను ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన 'బాహుబలి' సినిమా, అందులోని పాత్రల గురించి మాట్లాడారు. ఈ సినిమా రిలీజ్ రోజు ఎ÷-లాప్ టాక్ రావడం, కట్టప్ప క్యారెక్టర్‌ను తక్కువగా చూపించడం వంటి విషయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్నింటిని మించి 'సింహాద్రి' సినిమా చూసి చిరంజీవి రాజమౌళి దర్శకత్వ ప్రతిభకు థ్రిల్ అయ్యారని రామ్ చరణ్ చెప్పటం హాట్ టాపిక్ అయింది. అలాగే రాజమౌళితో వర్క్ చూశాక ఆయన సినిమాలో చేసేందుకు ఎంత పెద్ద హాలీవుడ్ నటుడైనా కాదనలేరని.. అంత గౌరవం రాజమౌళి పొందారని జేమ్స్ కెమెరూన్ కామెంట్స్ చేశారు. జో రుస్సో మాట్లాడుతూ 'ఆర్ఆర్ఆర్' సినిమాను చూసి సినీ ప్రపంచం విస్తుపోయిందని, దర్శకుడిగా రాజమౌళి పొటెన్షియల్ ప్రపంచవ్యాప్తంగా తెలిసిందన్నారు. హాలీవుడ్ నిర్మాతలు రాజమౌళితో సినిమాలు చేసేందుకు ముందుకొచ్చారాని, కానీ రాజమౌళి హాలీవుడ్‌కు వస్తారా? లేక ఇలానే తన వర్క్‌ను కంటిన్యూ చేస్తారా అనేది ఆయన ఇష్టమని రూసో అన్నారు.



# సమగ్ర వ్యవసాయ ప్రణాళికలు ముఖ్యం !



హైదరాబాద్, ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

రుణమాఫీ యావత్తు ప్రక్రియ పంద్రాగస్ట్ నాటికి పూర్తవుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఇక రైతులకు ఏం చేస్తే మంచిదో ఆలోచన చేయాలి. అదేపనిగా రుణమాఫీలు లేకుండా వ్యవసాయాన్ని పరిశ్రమగా చేయగలగాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెరుగుతున్న పప్పులు, బియ్యం, ఉల్లిగడ్డలు, అల్లం వెల్లుల్లి ధరలను దృష్టిలో పెట్టుకుని, ఆ పంటలను ప్రోత్సహించాలి. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటుల ఎక్కడెక్కడ పండుతాయో ప్రణాళికలు సిద్దం చేసి, రైతులు ఆయా పంటలు పండిచేలా చేయాలి. భూసార పరీక్షలు జరిపించి, సేంద్రియ ఎరువులను సిద్దంచేసి రైతులకు అందుబాటులోకి తేవాలి. దీంతో వారు కూడా ఆయా పంటలు వేయడానికి సిద్దం అవుతారు. అవసరమైతే రైతులకు పంటలపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలి. ఇలా చేయడం వల్ల ఆహారా ధాన్యాల కొరతను అధిగమిస్తాం. రైతులకు కూడా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కుతాయన్న భరోసా కలుగుతుంది. నిజానికి దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రణాళిక రావాలి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఇలాంటి ప్రణాళికలు వస్తే దేశానికి ఆదర్శంగా ఉంటుంది. వ్యవసాయం బాగుపడాలంటే కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిందే. వారికి అండగా నిలవాల్సిందే. అన్నింటికి మించి వ్యవసాయ పరంగా అన్ని రకాల సాయం అందించాల్సిందే. ఇదే సందర్భంలో వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. ప్రధానంగా వారు ఏ పంటలు వేయాలో ప్రభుత్వమే సూచించాలి. అలాగే పండించిన పంటలకు మద్దతు ధరలను ఇచ్చి కొనుగోలు చేయడంవల్ల సగం సమస్యలు తీరుతాయి. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వరదలు, అకాల వర్షాల వంటి సమయాల్లో బీమా వర్తించేలా సమగ్ర బీమా పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాల్సి ఉంది. మార్కోట్లో దోపిడీని ఆరికట్టాలి. ఇవన్నీ సమయా నుకూలంగా జరిగితే రైతులకు అంతకుమించిన సాయం అక్కర్లేదు. కానీ ఇవన్నీ పక్న పెట్టి రైతులకు ఏం చేయాలో అది చేయకుండా ప్రకటనలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే వడ్డీలేని రుణాలకు అవకాశం ఇవ్వాలి. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వారికి అండగా నిలవాలి. ఇవన్నీ పక్కన పెట్టి ఎన్నికల సమయంలో తాయిలాలు ప్రకటించడం జరుగుతోంది. నిజానికి రుణమాఫీ అవసరం లేని విధంగా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలి. ఉచిత విద్యుత్ పాటు, రుణమాఫీలు లేని విధానాలు రావాలి. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ అన్నది కూడా సమీక్షించాలి. ఎలాంటి రైతులకు ఇవ్వాలి...ఎంతవరకు ఇవ్వాలన్నది కూడా ముఖ్యమే. దీంతో విద్యుత్ ఆడిటింగ్ జరగాలి. వ్యవసాయం పంపుసెట్లకు ఇస్తున్న విద్యుత్‌లో ఎలాంటి పంటలు వేస్తున్నారో చూడాలి. దానికి లెక్కాపత్రం ఉండాలి. లేకుంటే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు ద్వారా విద్యుత్ ఆడిటింగ్ ప్రక్రియను చేపట్టాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న రైతు..ఏ పంపట పండిస్తున్నాడో లెక్కలు వేయాలి. విద్యుత్ ఉచితమే అయినా ఆడిట్ జరగాల్సిందే. ఏ రైతు ఎంత విద్యుత్ వాడుతున్నాడో తెలియాలి. అలాగే ఎంత విద్యుత్ ఖర్చవుతుందో తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. విద్యుత్ పేరుతో ఇతరత్రా పనులకు విద్యుత్ వినియోగిస్తున్నారా అన్నది కూడా తెలుసు కోవాలి. విద్యుత్ అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిందే. ఉచిత విద్యుత్‌ను కేవలం వ్యవసాయానికే వాడాలి. ఇందులో కూడా పారదర్శకత రావాలి. దీంతో పాటు ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది..ఏయే పంటలు వేస్తున్నారన్నది ఆరా తీయాలి. నిజంగానే ఉచిత విద్యుత్ సద్వినియోగం అవుతుందా లేదా అన్నది కూడా క్షేత్రస్థాయిలో

పరిశీలన చేయాలి. ఏ పథకం కూడా దుబారా కారాదు. ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ ఉచిత విద్యుత్ ఖర్చులో ప్రజల భాగస్వామ్యం ఉంది. మీటర్ల విషయంలో రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీటర్లు బిగించినా ఉచిత విద్యుత్ కొనసాగుతుందనిప్రభుత్వం భరోసా ఇవ్వాలి. ఒకవేళ దీనిని నిలిపివేస్తే అప్పుడు ఆందోళనలు చేయాలి. నిజానికి మీటర్లు బిగించి రైతులకు అకౌంటబులిటీ విధించాల్సిందే. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. ఏ రాష్ట్రం అయినా పారదర్శక విధానాలు అవలంబిం చాలి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, వాటికి అవసరమయ్యే విద్యుత్ వంటి విషయాల్లో నిజాయితీ ఉండాలి. ఓ అవగాహన ఉండాలి. ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యం లో విద్యుత్ ప్లాంట్ల పనులు అదేస్థాయిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇరు తెలుగు రాష్ట్రాలపై ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సి ఉంది. రైతులకు ఏంకావాలో వారినే అడగాలి. ఎలాంటి సాయం కవాలో వారినుంచే సమాచారం తీసుకోవాలి. వ్యవసాయరంగం బలోపేతానికి ఇలాంటి చర్యలు దోహదపడతాయి. వాటినే అమలు చేస్తే వారు ఆనందిస్తారు. విత్తనాలు మొదలు, ఎరువులు, నీటి లభ్యత, పంటలు తదితర అంశాల సమచారమంతా ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలి. అన్ఇనంటికి మించి అవసరమైన పంటలు వేసేలా రైతులను సిద్దం చేయాలి. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేసేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇలా సమగ్ర వ్యవసాయ విధానాలను రాష్ట్రాలు అమలు చేస్తే వ్యవసాయ సంక్షోభాలు రావు.

# వయనాడు సహాయకచర్యల్లో అద్భుతం

- **కొండలో చిక్కుకున్న గిరిజన కుటుంబం గుర్తింపు**
- **అతి కష్టం మీద కిందకు తీసుకుని వచ్చిన అటవీ బృందం**
- **బృందాన్ని అభినందించిన కేరళ సిఎం విజయ్**



వయనాడ్,ఆగస్ట్3((అక్షరంన్యూస్)

కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఓ వైపు మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అదే సమయంలో సహాయకచర్యల్లో సిబ్బంది నిరంతరాయంగా శ్రమిస్తోంది. ఈ రక్రమంలో గిరిజన కుటుంబాన్ని కాపాడిన తీరు ఇప్పుడు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. విపత్తులో కొండ చరియలు విరిగిపడటంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు నేటికీ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృత్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు... ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరిజన కుటుంబం చిక్కుకొని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దేశంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకొని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్దిరోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయి ఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు. దీంతో తమ వద్ద

ఉన్న ఆహారాన్ని వారికి తినిపించామన్నారు. తమతో రావాల్సిందిగా వారిని కోరగా ఆ కుటుంబం నిరాకరించిందని, సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని ఎంతో బతిమాలగా వారి తండ్రి ఒప్పుకున్నారని తెలిపారు. పిల్లలు ఇద్దరినీ తమ శరీరాలకు కట్టుకొని తాళ్ల సహాయంతో గిరిజన కుటుంబాన్ని కొండపై నుంచి సురక్షితంగా కిందకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు. అనంతరం వారిని అత్తమాల యాంటీ-పోచింగ్ కార్యాలయానికి తరలించినట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుతం వారు అక్కడ సురక్షితంగా ఉన్నారన్నారు. వర్షాలు తీవ్రరూపం దాల్చడంతో అటవీశాఖ వాయనాడ్‌లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు చెందిన చాలామందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ కుటుంబాన్ని కాపాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో కేరళ సీఎం పినరయి విజయన్ స్పందించారు. సహాయక బృందాన్ని కొనియాడారు. వయనాడ్‌లో నెలకొన్న బీభత్సంలో అటవీ అధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. రెస్క్యూ బృందం 8 గంటలపాటు శ్రమించి, ప్రాణాలకు తెగించి ఓ మారుమూల గిరిజన కుటుంబంలోని ఆరుగురి ప్రాణాలను కాపాడింది. ఈ విషాద సమయంలో సహాయక బృందాలు అందిస్తున్న తోడ్పాటు వారిలోని గొప్పతనాన్ని తెలియజేస్తోంది. మనం ఇలా ఐక్యంగా ఉంటూ ధైర్యంగా కష్టాలను ఎదుర్కొందాం.. పునర్నిర్మించుకుందాం అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.





## సమాజ శ్రేయస్సుకు ఎఫ్ ఆర్టీఐ కృషి ప్రత్తిపాటి

### ఎఫ్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షుడు పత్తిపాటి చంద్రమోహన్ ని కలిసిన రేవతి



తిరుపతి, ఆగస్టు 3 (అక్షరంన్యూస్)

సమాజ శ్రేయస్సుకు ఫోరమ్ ఫర్ ఆర్టీఐ కృషి చేస్తున్నదని జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ చెప్పారు.శనివారం జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ను తిరుపతి జిల్లా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగపట్ల రేవతి గౌరవపూర్వకంగా కలిశారు.5 జాతీయ అవార్డులు పొందిన చంద్రమోహన్ ను రేవతి మరియు ఎఫ్ఆర్టిఐ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తూ పేద ప్రజల ఆదరణ పొందాలని సూచించారు. సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్ పై అవగాహన కల్పిస్తూ సమావేశాలు నిర్వహించాలని కోరారు.తిరుపతి జిల్లాలో బలమైన టీమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు రేవతి తెలిపారు.అనంతరం రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిశారు.ఈ కార్యక్రమంలో ఏవి.మహాలక్మి, కొణిదల మాతయ్య,తుళ్ళూరు మండల అధ్యక్షులు నల్లగొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంపు పై ఆశా వర్కర్లు హర్షం..

యానాం ఆగస్టు 3, (అక్షరంన్యూస్) యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కృషి మరువలేనిదని తమ వేతనాలు పెంపుకు ఎనలేని కృషి చేశారని ఆశా వర్కర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద శనివారం విలేకరులతో మాట్లాడారు. మల్లాడి కృష్ణారావు తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా రూ. 6 వేల నుంచి రూ.10 వేల వరకు ప్రభుత్వంతో మాట్లాడి జీతాలు పెంచారన్నారు.ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావుకు,సీఎం రంగసామి,లెఫ్టినెంట్ గవర్నర్,చీఫ్ సెక్రటరీ,ఆరోగ్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాదిగల ప్రాణ త్యాగాల ఫలితమే వర్గీకరణ..లక్ష్మన్న



కర్నూలు టౌన్. (అక్షరంన్యూస్)

30 ఏళ్లుగా మాదిగల ప్రాణ త్యాగాల ఫలితం ఎస్సీల వర్గీకరణకు రాజ్యాంగబద్ధహక్కు అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పేరుపోగు లక్ష్మన్న తెలిపారు. కర్నూలు మండలం బి. తాండ్రపాడు గ్రామంలో బాబాసాహేబ్ అంబేద్కర్, ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పేరు పోగు లక్ష్మన్న మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రయోజనాల కోసం ఉమ్మడి పోరాటం చేయాలన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం పోరాడాలన్నారు. ఎంతోమ ంది మాదిగల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు వర్గీకరణ సాధ్యం అయ్యింది అన్నారు.

## వైద్యం, సంగీతంలో అద్వితీయ ప్రతిభ

- **బహుముఖ ప్రతిభాశాలి పినాకపాణి**

శ్రీకాకుళం,ఆగస్ట్3 (అక్షరంన్యూస్)

పద్మభూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి... ఈ పేరు వినగానే మనకు ఓ ప్రఖ్యాత వైద్యుడే కాకుండా ఒక కర్ణాటక సంగీత విద్వాంసుడు జ్ఞాపకానికి వస్తారు.. వృత్తి పరంగా వైద్యుడిగా ఆ విభాగంలో ప్రతిభ కనబరచడమే కాకుండా సంగీతంలోనూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇంతటి మహనీయుడు శ్రీకాకుళం జిల్లా వారు కావడం గర్వకారణం. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం ప్రియాగ్రహారంలో శ్రీపాద కామేశ్వర రావు, జోగమ్మ దంపతులకు 1913 ఆగస్టు 3న జన్మించారు.పినాకపాణి 11వ ఏట వరకు ప్రియాగ్రహారంలో ప్రాథమిక విద్య, విజయనగరంలో ప్రాథమికోన్నత విద్యనభ్యసించారు. 1939లో ఆంధ్రా మెడికల్ (విశాఖ) కళాశాలలో ఎంబీబీఎస్, 1945లో జనరల్ మెడిసన్‌లో ఎండీ పూర్తి చేశారు. కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా, సూపరింటెండెంట్‌గా పని చేసి 1968లో ఉద్యోగ విరమణ పొంది... ఆ జిల్లాలోనే స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. రాజమండ్రికి చెందిన లక్ష్మణరావు వద్ద తొలి సంగీత పాఠాలు నేరుకున్న పినాకపాణి వయోలిన్ విద్వాంసులు ద్వారం వెంకటస్వామి వద్ద శిష్యరికం చేశారు. 1984లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. 99వ జన్మదినం నాడు 'జ్ఞానవిద్యా వారధి' బిరుదుతో టీటీడీ సత్కరించింది. శ్రీపాద తనకు లభించిన స్వర్ణ పతకాలను కరిగించి భద్రాచలం సీతమ్మకు వడ్డాణం చేయించి సమర్పించారు. పాణినీయం, ప్రవృత్తి, స్వర రామమ్, అభ్యాసమ్, 'నా సంగీత యాత్ర' అనే రచనలు చేశారు. 2013 మార్చి 11న 99 ఏళ్ల వయసులో శ్వాసకోస వ్యాధితో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. డాక్టరూ, సంగీత జ్ఞాని అయిన కీర్తిశేషులు శ్రీపాద పినాకపాణి గారు తృప్తిగా నిండు నూరేళ్ళు జీవించినట్టే భావించాలి. ఎందుకంటే వృత్తిలో తృప్తి లేనిదే పరుల బాగు కోసం వైద్యసేవ చేయడం కష్టం కనుక. ప్రవృత్తిగా సంగీత విద్య నభ్యసించి పదిమందికి నేర్పడంలోనూ ఎంతో తృప్తి ఉంది కనుక. రోగాలు మాపేవి రాగాలు అని ఆయన ద్వారా తెలుసుకున్న వారంతా ఎప్పుడో ఒకప్పుడు ఆయన్ని రెండు చేతులా నమస్కరించి తృప్తి పొందే ఉంటారు. తృప్తిగా బతక నిచ్చేది మంచి నీరు కాబట్టి ఆయన వల్ల బతికి బట్ట కట్టిన ఉత్తరాది వారొకాయన పినాకపాణి అంటే 'పీనేకా పానీ' అని తృప్తిగా చమత్కరించారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఎంపీకి వినతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్టు - 03(అక్షరం న్యూస్ ):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని శనివారం కరీంనగర్ లో ముస్తాబాద్ బీజేపీ మండల కార్యదర్శి బాధ నరేష్ మర్యాద పూర్వకంగా కలిశారు మండలం లోని .చీకోడ్ గ్రామానికి ఓపెన్ జిమ్ మంజూరు చేయాలని బండి సంజయ్ ను కోరారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల స్పృహ పెరిగింది. వ్యాధినిరోధక శక్తి పెంచుకునేందుకు వ్యాయామాన్ని ఎంచుకుంటున్నారని వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు మైదానాల బాట పడుతున్నారని,ప్రజల అవసరాలను గమనించి, ఉరుకులు పరుగుల జీవితంతో హడావిడిగా ఉన్న యువత ఆరోగ్యం పైన సరిగ్గా దృష్టి పెట్టాలంటే వ్యాయామమే సరైన మార్గమని, కానీ,గ్రామంలో ఓపెన్ జిమ్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని వారి దృష్టికి తీసుకుపోయమని దీనిపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారాని తెలిపారు.

## అవ్వా తాతలకు ఉత్తరం రాద్దాం రండి గోడ ప్రతి ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -03(అక్షరం న్యూస్ ):** కేంద్ర సాహిత్య అకాడెమీ బాలసాహిత్య పురస్కార గ్రహీత డా.పత్తిపాక మోహన్ "బాలసాహిత్య రజతోత్సవాల"లో భాగంగా పత్తిపాక ఫౌండేషన్-గరిపెల్లి ట్రస్ట్ ద్వారా ఆగస్టు మొదటివారంలో నిర్వహించబడు బడి పిల్లల సృజనాత్మక రచనా శిల్పశాల, కేంద్ర సాహిత్య అకాడెమీ బాలసాహిత్య పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం పోస్టల్ కవర్ ను విడుదల చేసిన సందర్భంగా అవ్వాతాతలకు ఉత్తరం రాద్దాం రండి కార్యక్రమ గోడ ప్రతులను ముస్తాబాద్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నిమ్మ రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమ నిర్వహణకు ఎంపిక చేసిన పాఠశాలల్లో ముస్తాబాద్, గంభీరావుపేట, మండలాల అన్ని పాఠశాలు ఉండడం పిల్లల అదృష్టమని, మరచిపోతున్న ఉత్తరాల రచనను నేర్చుకుంటారని వారు అన్నారు. విద్యార్థుల సృజనాత్మక రచనకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పాటు నందిస్తాయని బాల సాహితీవేత్త గరిపెల్లి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా బిందు మాధవి, శివ కుమార్, రెండు మండలాల తెలుగు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిష్టంపేట అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 3 అక్షరం న్యూస్:** మండలంలోని కిష్టంపేట గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సూపర్ వైజర్ సావిత్రి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే, లేదా గంటరోపు ముర్రుపాలు పట్టించడం ప్రారంభించాలని సూచించారు. బిడ్డ జన్మించిన నుండి ఆరు నెలల వరకు తల్లిపాలను క్రమం తప్పకుండా అందించాలన్నారు. తల్లిపాలు అందించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల తర్వాత ఘన పదార్థాలను అందించాలని తెలిపారు. తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరిగి ఎదుగుదలకు సహకరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సావిత్రి, అంగన్వాడీ టీచర్ గీసా దేవేంద్ర, ఆయా వనిత, స్కూల్ టీచర్ శైలజ, గర్భవతులు షాబీనా బేగం, కడెం రవళి పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జ్యోతి నగర్ ఆగస్టు3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సైబర్ క్రైమ్ పట్ల యువత, స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్టీపీసీ ఏఎస్ఐ రాయిస్ అహ్మద్ అన్నారు. శనివారం స్థానిక పి కే రామయ్య కాలని లో పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు యువతకు అవగాహన కల్పించారు. సమావేశం నిర్వహించి సైబర్ క్రైంక్స్ ఎన్ని రకాలుగా జరుగుతున్నాయి ఏ విధంగా జరుగుతున్నాయి అనే విషయాన్ని వాళ్లకు క్లుప్తంగా వివరించారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది అంతేకాకుండా పరిసర ఏరియాలో అనుమానిత వ్యక్తులు గాని గుర్తుతెలియని వ్యక్తులు గాని తెలియని యెడల ఎన్టిపిసి ఎస్ఐ కి లేదా రామగుండం సిఐ కి లేదా 100 కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా చెప్పడం జరిగింది. అంతేకాకుండా గంజాయి తీసుకొస్తున్న తాగుతున్న ఎవరైనా వ్యక్తుల గురించి తెలిస్తే పోలీస్ వారికి తప్పకుండా సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ అంజి, మల్లికార్జున్, అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**- ప్రధాని నరేంద్ర మోడీ,మంద కృష్ణ మాదిగ లకు కృతజ్ఞతలు**
**- సీనియర్ జర్నలిస్టు,పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జిలుకర రమేష్**



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 3 అక్షరం న్యూస్:** ఎస్సీ ఉప కులాలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని గత 30 ఏళ్ల ఉద్యమ లక్ష్యం సుప్రీం కోర్టు తీర్పుతో నెరవేరిందని సీనియర్ జర్నలిస్టు,పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జిలుకర రమేష్ సంతోషం వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణ కొరకు సుప్రీంకోర్టులో ఏడుగురి జడ్జిలతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్నిస్తూ తీర్పు ఇవ్వడంపై రమేష్ హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాలుగు దశాబ్దాల పోరాట చరిత్ర ఫలించింది అన్నారు. కుట్రపూరితంగా,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాన్ని అనేకమంది చీల్చిన చివరికి మంద కృష్ణ మాదిగనే విజయం సాధించారన్నారు, దేశంలో దళిత జాతి మంద కృష్ణ మాదిగను చిరస్థాయిగా గుర్తుంచుకుంటుందన్నారు,ఏబిసిడి వర్గీకరణలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం పట్ల ఆయనకు మాదిగ జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు,ఎస్సీ ఎస్టీలకు సమన్యాయం జరగాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ చేసిన కృషి అమోఘం అన్నారు.వారికి కృతజ్ఞతలు తెలిపారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి విద్యా,ఉద్యోగ రంగాలలో సమన్యాయాన్ని పాటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# దళిత బంధు పథకం దారి మళ్లీతే సహించేది లేదు

**- వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలి...**
**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్):** దళిత బంధు పథకం దారి మళ్లీతే సహించేది లేదని, వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం చింతకాని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండల దళిత బంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులతో దళిత బంధు పథక అమలుపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకాని మండలంలో అర్హులైన లబ్ధిదారులందరికి దళిత బంధు పథక లబ్ధి మంజూరు అయినట్లు తెలిపారు. దళిత బంధు దుర్వినియోగంలో లబ్ధిదారునికి ఎంత పాత్ర ఉంటుందో, ప్రత్యేక అధికారులకు అంతే పాత్ర ఉంటుందన్నారు. మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన దళిత బంధు లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తామని ఆయన అన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, అన్ని గ్రామాలను ప్రత్యేక అధికారులు సందర్శన చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలు సేకరించాలన్నారు. దళిత బంధు కింద మంజూరైన యూనిట్లు లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా విచారణ చేయాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా గుర్తించి, వాటన్నిటిని వారంలోగా తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలన్నారు. దళిత బందు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం కానీ, బదిలీ చేయడం నేరమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేస్తామని ఆయన అన్నారు. డెయిరీ, మేకలు, గొర్రెలు యూనిట్లకు ఇన్సూరెన్స్ చేయించింది, చనిపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇప్పించారా అని అధికారులను ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధికారుల బాధ్యతని ఆయన అన్నారు. డెయిరీ యూనిట్లలో గేదెలు ఏమయ్యాయి? లబ్ధిదారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు? విచారించాలన్నారు. జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ పనులలో ఉపయోగించాలన్నారు. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చర్యలు చేపెట్టాలన్నారు. దళితబంధు పథకం వందకువంద శాతం విజయవంతం కావాలని, దళిత బంధు పథకం లో లబ్ధి పొందిన వారు ఎలా ఉపయోగించుకుంటున్నారు అనే సమాచారాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దళిత బందులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడంగాని, వెరొక్కరికి ధారాదత్తం చేయడానికి వీల్లేదని అన్నారు. దళిత బంధు పథకం లబ్ధిదారులు ఆ పథకం ఎలా నిర్వహిస్తున్నారు చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని, నూటికి నూరు పాళ్ళు దళిత బంధు లబ్ధిదారులు వ్యాపారం చేయాల్సిందేనని, వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన యూనిట్లు ఉండాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో చింతకాని మండలాన్ని దళిత బంధు పథకానికి సాచురేషన్ మోడ్ లో ఎంపిక కాగా, 3462 మంది లబ్ధిదారులని గుర్తించినట్లు తెలిపారు. 1888 మంది లబ్ధిదారులకు వంద శాతం దళిత బంధు లబ్ధి చేకూర్చగా, మిగిలిన 1574 మందికి మొదటి దఫా యూనిట్లు మంజూరు చేసి, గ్రౌండింగ్ చేశామన్నారు. మొదటి దఫా యూనిట్ల మొత్తం పోనూ, రూ. 28 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో, రూ. 2 కోట్లు గేదెలు, గొర్రెల యూనిట్ల కొనుగోలుకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఖాతాలో నిల్వ ఉన్నాయన్నారు. వారం రోజుల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామాల సందర్శన చేసి, మంజూరు యూనిట్ల స్థితిగతులు ఆరా తీస్తారని, దళిత బంధు పథకం పక్కదారి పట్టించిన చోట, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. విజయవంతంగా నడుస్తున్న యూనిట్లకు సంబంధించి, లబ్ధిదారులకు రెండో దఫాలో ఏ తరహా యూనిట్లు మంజూరు చేయాలి, వారి ఆర్థికాభివృద్ధికి ఎలా చేస్తే బాగుంటుందనే దారిపై సమగ్రంగా పరిశీలన చేసి, నివేదిక సమర్పిస్తారని కలెక్టర్ అన్నారు.

సమీక్ష లో గ్రామ ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల్లో మంజూరు యూనిట్లు, వాటి స్థితిగతులను వివరించారు. ఉప ముఖ్యమంత్రి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఇడి ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సహకార ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, చింతకాని మండల ఎంపిపి కె. పూర్ణయ్య, జెడ్పిటిసి పి. తిరుపతి కిషోర్, గ్రామ ప్రత్యేక అధికారులు/వివిధ శాఖల జిల్లా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం

**- దాతృత్వం చాటుకున్న దాతలు.**
**- ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి చేతులమీదుగా అందజేత.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 03 (అక్షరం న్యూస్):** ఈనెల 9న పేదింటి అమ్మాయి వివాహం జరగనుండడంతో పెళ్లికూతురు తల్లి కోసిని లక్ష్మి ట్రస్టును సంప్రదించగా ట్రస్టు మరియూ ఇతర గ్రూపులలో పోస్ట్ చేయగా దాతలు స్పందించి పట్టుచీర, 50కిలోల బియ్యం, 25వేల రూపాయలు విరాళాల రూపంలో అందించగా శనివారం రోజున పెళ్లికూతురు తల్లి లక్ష్మికి ఏఎస్పీ శేషాద్రిని చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వహకులు తెలియజేశారు. ట్రస్టు సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్, గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేసిన 24 గంటల్లో స్పందించి విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పోలాస రాజేందర్, తోట రాజు, నంది సాయికుమార్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు చిన్నారి బాలిక మృతి

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారాల రమేష్**





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 03:** అభం.. శుభం తెలియని చిన్నారి బాలిక పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన మండలం. లోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన గన్నోజు మధు-లాస్య దంపత ల కూతురు రుద్రాక్షి (5) ఇంట్లో నిద్రిస్తుండగా పాము కాటుకు గురయింది. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించిగా, అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. చిన్నారి మృతితో తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువురి హృదయాలను కలచివేసింది. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ బాలిక మృతదేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం బాలిక తల్లిదండ్రులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటీసీ శాగ నాగరాజు గౌస్, శివరాత్రి రాజు, జోగు శ్రీకాంత్, మధు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహారం మార్పు ద్వారానే ఆరోగ్యం సురక్షితం..





**- స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు గట్టినేని సురేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**
**- 300 మందికి ఉచితంగా 2డి ఎకో పరీక్షలు చేసిన ప్రముఖ డాక్టర్ పేర్ల హర్షతేజ...**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్):** అనారోగ్యానికి దూరంగా వుండాలంటే ప్రతి రోజూ సరైన వ్యాయామంతో పాటు, సమతుల్యం కలిగిన ఆహార నియమాలు పాటించడం ద్వారా జీవిత కాలం ప్రతి వ్యక్తి సంతోషంగా జీవితం గడపవచ్చు అని స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు గట్టినేని సురేష్, సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం ఖమ్మం మంచికంటి పంక్షన్ లో వైద్య శిబిరం జయప్రదంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం మారుతున్న తరుణంలో మంచి ఆరోగ్య ఆహారం తీసుకోకుండా నేటి యువతరం పాస్ట్ ఫుడ్ కు అలవాటు పడ్డారని దిని ఫలితంగా తక్కువ వయస్సులోనే తీవ్రమైన అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టూముడుతున్నాయి. అని ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ రోజుకు పెరుగుతున్న జింక్ ఫుడ్ ఫలితంగా కేన్సర్ పెద్ద ఎత్తున పెరుగుతుంది అని, రాబోయే కాలంలో క్యాన్సర్ మరింత విజృంభించక ముందే మనిషి మేలుకోవాలని సూచించారు. ప్రతి రోజూ వ్యాయామాన్ని జీవితంలో ఒక భాగం చేసుకోవాలి అని కోరారు. బలమైన ఆహారం, సమతుల్యంగా వుండే ఆహారం తీసుకోవడం ద్వారా గుండెపోటుకు గురి కావడం చూసుకోవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు పెంచాలని వారు సూచించారు. మెడికల్ క్యాంపులో 300 మంది ప్రజలకు గుండెకు సంబంధించిన 2డి ఎకో పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రముఖ డాక్టర్ పేర్ల హర్షతేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్, గుమ్మడి రాఘవేంద్ర, డొగుపర్తి కృష్ణ సుమంత్ 400 మంది పేషెంట్లకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా విలువైన మందులు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు చీకటి భారివి, కొల్లి ఆనుదీప్, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు ఆధ్వర్యంలో బిపి, షుగర్, పక్షవాతం పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసురావు, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, నర్రా రమేష్, పి వాసు, అఫ్జల్ , అరుణ , పి కృష్ణారావు, టి జనార్ధన్, వెంకట్రావు, మోహన్, సిహెచ్ భద్రం , గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి పరామర్శ



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 03(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను దళిత సంఘం నాయకులు శనివారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు వేముల జగదీష్, అంబాల చక్రపాణి, కొమ్ముల రవీందర్, బైరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్‌కు 10 కుర్చీలు వితరణ..




**ఖమ్మం/ వైరా ఆగస్టు 3 (అక్షరంన్యూస్) :** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో రీజియన్ ఛైర్పర్సన్ లయన్ డీపీసీరావు పుట్టినరోజు సందర్భం గా వైరా లో నూతనంగా ఏర్పడిన 100 పడకల హాస్పిటల్ కు 10 కుర్చీలు అందించారు. ఈ కార్యక్రమము లో హాస్పటల్ సూపెరెంటెంట్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతా అడగానే కుర్చీలు అందించినందుకు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ని అభినందించారు. ఈ కార్యక్రమములో డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైస్ ప్రెసిడెంట్ గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, మర్రికంటి రాంగోపాల్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ - 03(అక్షరం న్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న బొలెరో పికప్ ను బంధన్ కల్ గ్రామము వద్ద పట్టుకున్నట్లు ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు.సంబంధిత డ్రైవర్ శ్రీనివాస్, వాహన యజమాని అర్జున్ రావు ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని,వారు ఎంతటి వారైనా ఉపేక్షించలేదని,నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తే పట్టుకొని కేసులు చేసి,అట్టి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## పీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన సురేష్ రెడ్డి



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 03 అక్షరం న్యూస్ :** జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మణ్ కాలేయ సంబందిత వ్యాధితో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా అతనికి లివర్ మార్పిడి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో వారి ఆరోగ్య సమస్యలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వారి చొరవతో మంజూరు అయినా మూడు లక్షల రూపాయల పీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లెటర్ ని శనివారం రోజున సురేష్ రెడ్డి గుమ్మడి లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా లక్ష్మణ్ కుటుంబసభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుమ్మడి శ్రీనివాస్ తీగల అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. విద్యార్థులకు ప్రశంసలు...



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్):** సృజనాత్మకతే నూతన ఆవిష్కరణలకు మూలమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్ జె.యన్.టి.యు. క్యాంపస్లో టెక్నాలజీ బిజినెస్ ఇన్ క్యుబేటర్ (టి.బి.ఐ.) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పార్క్ 1.0 సదస్సుకు స్థానిక యస్.బి.ఐ.టి. విద్యార్థులు ఎంపిక అవ్వడం, రాష్ట్రస్థాయి ప్రదర్శనలో ప్రశంసలు పొందటం పట్ల కృష్ణ విద్యార్థులను అభినందించారు. గత మార్చ్ నెలలో స్పార్క్ 1.0 పేరుతో విద్యార్థులనుండి ఆన్లైన్లో ఆవిష్కరణలను జె.యన్.టి.యు ఆహ్వానించింది. రాష్ట్ర స్థాయిలో 63 గ్రూపులు పంపగా యస్.బి.ఐ.టి. నుంచి 8 ఆలోచనలు పంపామని, ఇందులో చివరి దశకు 3 ఆవిష్కరణలు చేరి ప్రశంసలు అందుకున్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులతో రానున్న రోజులలో రాష్ట్ర స్థాయిలో జె.యన్.టి.యు. స్టార్టప్ సమ్మిట్ నిర్వహిస్తారని వారు తెలిపారు. అకాడమిక్స్ తో పాటుగా ఇన్నోవేషన్, ఇన్క్యుబేషన్, ఎంటర్ప్రెన్యువర్షిప్ మరియు స్టార్ట్ ప్ల పై నిరంతరం విద్యార్థులకు అవగాహనా కల్పిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. తమ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేసామని, తరగతి గదులలో పాఠాలతో పాటు నూతన ఆవిష్కరణలపై సమగ్ర వివరాలను విద్యార్థులకు అందిస్తున్నామని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో తమ విద్యార్థుల ఆలోచనలు వినూత్నకంగా ఉండటం, ప్రశంసలు అందుకోవటం తమకు గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ మరియు ఇన క్యుబేషన్ సెల్ ఇన్చార్జి డా" యస్. శ్రీనివాసరావు, డా" స్ఫూర్తి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానం..





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 3 (అక్షరంన్యూస్):** అన్నారుగూడెం గ్రామములోని శ్రీ అంకమ్మ మహాలక్ష్మమ్మ కళ్యాణ మండపంలో జరిగిన తల్లాడ మండల పరిషత్ పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నాయకులు సమావేశంలో పాల్గొన్న అనంతరం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు తల్లాడ ఎంపీటీసీ తిరుమల దేవి అన్నారు.
గూడెం ఎంపీటీసీ గోవిందు విజయమ్మ ల ను మరియు బిల్లుపాడు ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం లను అభినందించి శాలువలతో సత్కరించిన భాజపా నాయకులు ఆ పతి వెంకట రామారావు, చల్లా నాగులు, తేజావత్ బాలాజీ నాయక్, గాదె కృష్ణారావు, తమ్మిశెట్టి కృష్ణ, వాడవల్లి నాగేశ్వరరావు, రాయల రమేష్, చల్లా నరేష్, గుండ్యాల గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు మైక్ సెట్ వితరణ





**ఖమ్మం/ వైరా ఆగస్టు 3 (అక్షరంన్యూస్):** వైరా లోని శాంతినగర్ బిసి కాలనీ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రాయితీతో కూడిన పదివేల రూపాయల విలువైన మైక్ సెట్ ను రీజియన్ చైర్ పర్సన్ డాక్టర్ పూర్ణచంద్రరావు పుట్టినరోజు పురస్కరించుకొని వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాలకు అందించారు. పాఠశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చొరవతో రాయితీతో కూడిన మైక్ సెట్ ను అందించామని తెలిపారు. జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ మండలంలోని అనేక పాఠశాలలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బల్లలు కుర్చీలు టీవీలు పిల్లలకు డ్రస్సులు మౌలిక సదుపాయాలు అందించామని తెలిపారు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాఠశాలలోని పిల్లలకు తన సొంత గాబుక్స్ అందించటం పాఠశాల అభివృద్ధికి సహకరించటం మైక్ సెట్ వితరణ కూడా వారి దాతృత్వం తో అందించటం అభినందనీయమని వారన్నారు ఇలా ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు ముందుకు వస్తే మౌలిక సదుపాయాలు అందించడానికి లయన్స్ క్లబ్ ముందుంటుందని వారు తెలిపారు. పుట్టినరోజు జరుపుకుంటున్న డిపిసిరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైక్ సెట్ ను పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరి కంటి రాంగోపాల్ వైస్ ప్రెసిడెంట్ కొల్లా రాంబాబు చింతోజు నాగేశ్వరరావు పులి కృష్ణార్జునరావ్ వై. బుచ్చి రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భూక్య సుశీల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సుజాత ఉపాధ్యాయులు బివి జి వరప్రసాద్ సి అర్ పి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయండి..

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కోరిన మత్స్యశాఖ ఒప్పంద ఉద్యోగులు**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 03 (అక్షరం న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో ఎట్లాగైతే ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేశారో అదే విధంగా మత్స్య శాఖలో ఒప్పంద ప్రాతిపదికన(కాంట్రాక్టు) విధులు నిర్వర్తిస్తున్నా తమను క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మత్స్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాముల రమేష్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను ఆయన నివాసంలో పలువురు ఉద్యోగులు కలిసి వినతిపత్రం సమర్పించారు. జి.ఓ నెంబర్ 17తో మత్స్య శాఖలో విధుల్లో చేరిన తాము 2017 నుండి సుమారు 189 మంది ఉద్యోగులం వివిధ హెూదాల్లో పని చేస్తున్నామని, కానీ గత ప్రభుత్వం ఆయా విభాగాల్లోని కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసినప్పటికీ తమను విస్మరించిందని, దీనిపై ఏడాది క్రితం 48 రోజులు సమ్మె నిర్వహించి అప్పటి ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ తమకు న్యాయం జరగలేదని, ఇప్పటికైనా నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆందోళనను, ఆవేదనను అర్థం చేసుకొని, ఉద్యోగమే ఊపిరిగా భావిస్తూ నిరంతరం క్షేత్రస్థాయిలో తిరుగుతున్న తమను అందరి ఉద్యోగుల వలే గుర్తించి, తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ సభ్యుడు శివ శంకర్ మాట్లాడుతూ తమ ఆవేదనను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అర్థం చేసుకొని విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారని, ఈ క్రమంలో తమ ఆవేదనను అర్థం చేసుకుని, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చిన ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, ఏసుదాస్, శివ, సతీష్, లక్ష్మీ రాజ్యం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు విరివిరిగా మొక్కలు నాటాలి

**- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఆగస్టు 3:** ప్రతి ఒక్కరూ విరివిరి గా మొక్కలు నాటడంతో పాటు వాటిని రక్షించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు 75వ వనమ వోత్సవంలో కార్యక్రమంలో భాగంగామ%శీ%డలంలోని వెల్లి మోడల్ స్కూల్ ఆవరణలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగినకార్యక్రమానికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చెట్ల ప్రాముఖ్యతను తెలుసుకుని భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని, విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యతను తీసుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. మోడల్ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి అవసరమైన డైనింగ్ హాల్ ఏర్పాటుతో పాటు మెయిన్ రోడ్ నుండి బాలికల హాస్టల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, స్కూల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చెట్ల పెంపకం అవశ్యకత గురించి చక్కగా వివరించిన విద్యార్థిని సుస్మితను కడియం అభినందించారు.
అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, డీఆర్డీవో మొగులప్ప, జనగామ ఆర్డీవో కొమురయ్య, అడిషనల్ డిఆర్డీవోలు చంద్రశేఖర్, శ్రీనివాస రావు, ఫారెస్టు రెంజ్ ఆఫీసర్ కొండల్ రెడ్డి, డిఎల్పీవో పార్థసారథి. తహసీల్దార్ యుగేందర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సాయిబాబా, మారపాక ఇందిర తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609